ప్రజల కోసం.. ప్రకృతి కోసం.. సామాన్యుని గొంతుగా.. సామాజిక సమరంగా..

# ధర్మఘంటి

జాతీయ తెలుగు దిన పత్రిక

TELTEL/2012/47103

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 308 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | మంగళవారం 3 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 3

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

## మధ్యప్రాచ్యానికి మారిన భారత చమురు కొనుగోళ్లు

భారత్ ముడి చమురు కొనుగోలు విధానాల్లో మార్పులు చేస్తోంది. అమెరికా ఆంక్షల కారణంగా రష్యా చమురు కొనుగోలు క్లిష్టంగా మారిన నేపథ్యంలో భారత్ ఇప్పుడు సురక్షితమైన వనరులను ఎంచుకుంటోంది. రియల్ టైమ్ అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ డేటా ప్రకారం, రష్యన్ ముడి చమురు దిగుమతి జనవరి మొదటి మూడు వారాల్లో రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది, ఇది గత నెలలో సగటున 1.21 మిలియన్ బ్యారెళ్లుగా ఉంది.

## త్వరలో యాపిల్ డిజిటల్ చెల్లింపుల సేవలు ప్రారంభం

డిజిటల్ చెల్లింపులకు సంబంధించి భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. ప్రధానంగా యూపీఐ లాంటి డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ కారణంగా లావాదేవీలు అత్యంత సులభంగా, త్వరగా జరుగుతున్నాయి. అయితే, ఈ విభాగంలో దేశీయంగా ఇప్పటికీ గూగుల్, మెటా, అమెజాన్ లాంటి గ్లోబల్ కంపెనీలు, ఫోన్‌పే, పేటీఎమ్, భారత్‌పే లాంటి దేశీయ చెల్లింపుల యాప్‌ల హవా జోరుగా సాగుతోంది.



## తమ మాటల్ని వినలేదు.. తమను అవమానించారు

- ఢిల్లీలో మమత.. ఈసీపై తీవ్ర ఆరోపణలు
- 'సర్' పొంతన లేనిది. తప్పుల తడకగా ఉంది, అసంబద్ధమైనది
- ఈ ఎన్ఆర్సీ కారణంగా బీఎల్ఓలతో సహా 150 మందికి పైగా మరణించారు.
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



## ఉపాధి హామీ చట్టంలో ఉపాధికి గ్యారంటీ

- కొత్త చట్టంలో అధికార కేంద్రీకరణకు గ్యారంటీ
- సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఉపాధి హామీ పథకం అమల్లోకి
- ఆ పథకం వల్లే గ్రామీణుల వలసలు తగ్గుముఖం
- ఇప్పటివరకు 180 కోట్ల పనిదినాల కల్పన
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్

## హుందాగా తప్పుకుంటే కొంతైనా

# మీ గౌరవం నిలబడేది



- జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రావినారాయణరెడ్డి నేషనల్ అవార్డు ప్రదానం చేసిన రేవంత్ రెడ్డి
- రావి నారాయణరెడ్డికి సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం వెల్లడి
- కేసీఆర్‌పై విమర్శల వర్షం
- తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించింది
- స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది
- ప్రజల్లో చైతన్యం నింపిన వారే గొప్ప నాయకులు అవుతారు

హైదరాబాద్

రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై రావి నారాయణరెడ్డి పోరాడారని, నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాడారని, 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. హైదరాబాద్‌లో రావి నారాయణ రెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుందన్నారు. ప్రజల్లో చైతన్యం - మిగతా3లో



## కేసీఆర్‌ను సిట్ విచారణ కోసం

# పిలిస్తే తప్పేంటి?

- నా ఫోన్, నా భర్త ఫోన్లు ట్యాప్ చేశారని అనుమానాలున్నాయి
- సిట్ అధికారులు పిలిస్తే వెళ్లి విచారణకు సహకరిస్తా
- సిట్ విచారణను తప్పుపడుతూ కేటీఆర్ మాట్లాడటం సరైంది కాదన్న కవిత

హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండేళ్లవుతున్నా సిట్ విచారణ ముగింపునకు రావడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విచారణ త్వరగా పూర్తిచేసి దోషులకు శిక్ష పడేలా చూడాలని ఆమె కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత పాల్గొని - మిగతా3లో


## తెలుగు రాష్ట్రాలకు 'గేమ్ ఛేంజర్'గా హైస్పీడ్ రైళ్లు

- హైదరాబాద్ నుంచి 2గంటల్లోనే
- అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో రూ. 72,468 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు
- కొత్త రైల్వే ప్రాజెక్టులు, వంతెనల గురించి సర్వే జరుగుతోంది
- భూటాన్‌కు అనుసంధాన ప్రాజెక్టులు చేపడుతున్నాం
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



# రచ్చ పోరు

## పురపోరులో లెక్కకు మించి నామినేషన్లు



- ఉపసంహరణకు నేడే డెడ్‌లైన్
- మున్సిపల్ ఎన్నికల్లో ఉపసంహరణల గోల
- రెబల్ అభ్యర్థులను బుజ్జగిస్తున్న కాంగ్రెస్
- ఇదే అదునుగా ప్రత్యర్థి పార్టీల ఎత్తులు
- అధికార పార్టీకి సవాల్‌గా మారిన ఉపసంహరణలు

హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ఉత్కంఠభరితంగా మారింది. ముందు ఇంటి పోరు గెలిచి, తర్వాత రచ్చ పోరు గెలవాల్సిన పరిస్థితి వచ్చింది. సొంత పార్టీ వారే లెక్కకు మించి నామినేషన్లు వేయడంతో, ప్రధాన పార్టీలకు వారిని బుజ్జగించడం సవాలుగా మారింది. దీన్ని పరిష్కరించేందుకు ఎక్కడికక్కడ సమన్వయ కమిటీలు ఏర్పాటు చేశారు. మరో రెండు రోజుల్లో దారిలోకి : నామినేషన్ల ఉపసంహరణకు రెండు రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో పోటీకి దిగిన వారిని తమ దారిలోకి తెచ్చుకోవల్సిన అవసరం ఉంది. మరోవైపు టికెట్ దక్కక దిగులు - మిగతా3లో



## తమ టీవీకే పార్టీయే టాప్ ఇంజిన్

- ఒకటి డబ్బా ఇంజిన్.. ఇంకోటి రిపేర్ ఇంజిన్..
- బీజేపీ, డీఎంకేలపై విజయ్ ఫైర్
- "అప్పట్లో ప్రజల కన్నీళ్లు తుడిచేందుకే నటుడు ఎంజీఆర్..
- ఏఐఏడీఎంకేను స్థాపించారు. ఇప్పుడు మళ్లీ ప్రజలు కన్నీళ్లలో ఉన్నారు
- మేం కూడా ప్రజల కన్నీళ్లు తుడుస్తాం
- అన్నీ పొత్తులో ఉండే పార్టీలే

## సంక్షేమం + అభివృద్ధి =

# నేటి బడ్జెట్

- ఇది దేశాన్ని అద్భుతంగా ముందుకు నడిపించే బడ్జెట్'
- ఆర్థిక క్రమశిక్షణతో దేశాన్ని ఈ బడ్జెట్ ముందుకు నడిపిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు
- 'ఉపాధి అవకాశాలను, మౌలిక వసతులకు పెద్దపీట వేసిన బడ్జెట్
- రక్షణ, రైల్వే, ఫార్మా, అగ్రికల్చర్, మహిళా సంక్షేమానికి పెద్దపీట





## జాతీయ భద్రతకు సంబంధించిన విషయం మాట్లాడుతుంటే అడ్డుకున్నారు

- అవి మాట్లాడితే అంతా తెలిసిపోయేదని తనను ఎందుకు మాట్లాడనివ్వట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్
- భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడిందనే మాట నేను చెప్పింది కాదు
- స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడి
- ఈ పుస్తకం బయటకు వస్తే ప్రజలకు విషయం తెలుస్తుందని కేంద్రానికి భయం పట్టుకుందని వ్యాఖ్య
- దేశ భద్రతకు సంబంధించిన అంశాన్ని లోక్ సభలో లేవనెత్తేందుకు అనుమతించడం లేదని ఆరోపణ

## తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-1 గనులు కేటాయించాం



- రాజ్యసభలో కిషన్ రెడ్డి
- 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయించినట్లు వెల్లడి
- రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి స్పందించిన కేంద్రమంత్రి
- బొగ్గు గనులను ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించడం లేదన్న తమిళనాడు ఎంపీ

## సంపాదకీయం

# భారత ఆరోగ్య వ్యవస్థను మోస్తున్న మహిళా వైద్యులు

వైద్యం మానవ సమాజంలో అత్యంత విశ్వసనీయమైన సేవా రంగం. ప్రాణాన్ని కాపాడే ఈ వృత్తిలో సేవా దృక్పథం ఎంత ముఖ్యమో, సానుభూతి కూడా అంతే కీలకం. ఆ సానుభూతికి సహజ ప్రతిరూపంగా నిలిచింది మహిళా వైద్యుల పాత్ర. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 3న జాతీయ మహిళా వైద్యుల దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉన్న ఆలోచన కేవలం గౌరవ ప్రదర్శన మాత్రమే కాదు; భారత ఆరోగ్య వ్యవస్థలో మహిళల కృషిని గుర్తించి, వారి సేవలకు సామాజిక గుర్తింపును పెంపొందించడమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ రోజు ప్రపంచంలో తొలి మహిళా వైద్యురాలిగా గుర్తింపు పొందిన డాక్టర్ ఎలిజబెత్ బ్లాక్‌వెల్ జన్మదినం కావడం కూడా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత సమాజంలో మహిళలకు విద్య, వృత్తి స్వేచ్ఛ లభించని కాలంలో వైద్య రంగంలోకి మహిళలు అడుగు పెట్టడం ఒక విప్లవాత్మక పరిణామం. 19వ శతాబ్దం చివర్లో ఆనంది గోపాల్ జోషి, కదంబినీ గంగూలీ వంటి మహిళలు వైద్య విద్యను అభ్యసించడం అప్పటి సామాజిక నిర్మాణానికి పెద్ద సవాలుగా నిలిచింది. అప్పటి నుండి నేటి ఆధునిక వైద్య వ్యవస్థ వరకు మహిళా వైద్యుల ప్రయాణం అనేక పోరాటాలు, త్యాగాలతో నిండి ఉంది. ఈ చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే, మహిళా వైద్యుల దినోత్సవం ఒక స్మరణా దినం మాత్రమే కాదు; ఒక సామాజిక మార్పు ప్రయాణానికి గుర్తుగా నిలుస్తుంది.నేటి భారతదేశ వైద్య రంగంలో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగింది. నేషనల్ మెడికల్ కమిషన్ గణాంకాల ప్రకారం, మెడికల్ అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చేరుతున్న విద్యార్థుల్లో సుమారు 48 నుంచి 50 శాతం వరకు మహిళలే ఉన్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఈ సంఖ్య 55 శాతానికి మించి ఉంది. ఇది వైద్య విద్యలో మహిళల ఆసక్తి, ప్రతిభ ఎంతగా పెరిగిందో స్పష్టంగా సూచిస్తుంది. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నివేదికల ప్రకారం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న డాక్టర్లలో మహిళల వాటా గత రెండు దశాబ్దాల్లో దాదాపు రెట్టింపు అయింది. అయితే ఈ సంఖ్యలు ఆశాజనకంగా కనిపించినప్పటికీ, ఉన్నత స్థాయి వైద్య పరిపాలన, నిర్ణయాధికార స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యం ఇంకా పరిమితంగానే ఉంది.జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే?5 (ఔఈఊహా-5) నివేదికలు భారతదేశ ఆరోగ్య సూచికలలో మహిళా వైద్యుల పాత్ర ఎంత కీలకమో వెల్లడిస్తున్నాయి. మాతృ మరణాల రేటు, శిశు మరణాల రేటు తగ్గుదలలో మహిళా వైద్యులు, నర్సులు, ఆశా కార్యకర్తల సమిష్టి కృషి కీలకంగా నిలిచింది. 2000 సంవత్సరంలో ప్రతి లక్ష ప్రసవాలకు 370గా ఉన్న మాతృ మరణాల రేటు, 2019?21 కాలానికి వచ్చేసరికి 97కి తగ్గడం వెనుక మహిళా వైద్యుల నిరంతర సేవలు ప్రధాన కారణంగా పేర్కొన బడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా వైద్యుల లభ్యత పెరిగిన చోట్ల గర్భిణీ సంరక్షణ మెరుగు పడినట్టు ప్రభుత్వ నివేదికలు స్పష్టంగా సూచిస్తున్నాయి. గ్రామీణ భారతంలో మహిళా వైద్యుల అవసరం మరింత ఎక్కువగా ఉంది. సామాజిక సంప్రదాయాల కారణంగా మహిళలు తమ ఆరోగ్య సమస్యలను పురుష వైద్యులతో పంచుకోవడంలో సంకోచించే సందర్భాలు ఇప్పటికీ ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మహిళా వైద్యులు నమ్మకానికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నారు. మాతృ ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, రక్తహీనత నివారణ, బాలికల పోషణ వంటి అంశాల్లో మహిళా వైద్యుల జోక్యం వల్ల ఆరోగ్య అవగాహన గణనీయంగా పెరిగింది. జాతీయ ఆరోగ్య మిషన్ నివేదికలు, మహిళా వైద్యులు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవల వినియోగం అధికంగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాయి. కరోనా మహమ్మారి కాలం మహిళా వైద్యుల సేవలను దేశం మొత్తం ప్రత్యక్షంగా చూసిన సమయం. ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, కోవిడ్ ఫ్రంట్‌లైన్ వర్కర్లలో దాదాపు 60 శాతం వరకు మహిళలే ఉన్నారు. వైద్యులు, నర్సులు, ల్యాబ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు?ఈ సమస్త వ్యవస్థను నిలబెట్టిన ప్రధాన శక్తి మహిళలే. కుటుంబానికి దూరంగా ఉంటూ, సంక్రమణ భయాన్ని లెక్కచేయకుండా, ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తించిన మహిళా వైద్యులు నిజమైన సేవా స్ఫూర్తికి ప్రతీకలుగా నిలిచారు. అనేక ప్రభుత్వ నివేదికలు ఈ కాలంలో మహిళా వైద్యులు ఎదుర్కొన్న మానసిక ఒత్తిడి, శారీరక ప్రమాదాలు, కుటుంబ విరహ వేదనలను కూడా ప్రస్తావించాయి. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, కోవిడ్ కాలంలో పనిచేసిన మహిళా వైద్యుల్లో సుమారు 35 శాతం మంది తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనయ్యారని, అయినా సేవలో వెనక్కి తగ్గలేదని వెల్లడైంది. ఇది వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనం. అయితే మహిళా వైద్యుల ప్రయాణం సవాళ్ల రహితమని చెప్పలేం. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న మహిళా వైద్యులు అనేక నిర్మాణాత్మక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నీతి ఆయోగ్ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో, పని ప్రదేశాల్లో లింగ వివక్ష, రాత్రి విధుల భద్రత, వృత్తి?కుటుంబ సమతుల్యత వంటి అంశాలు మహిళా వైద్యుల ముందున్న ప్రధాన సవాళ్లుగా పేర్కొనబడ్డాయి. ముఖ్యంగా గర్భధారణ, మాతృత్వ దశలో అనుకూల విధానాలు లేకపోవడం వల్ల కొంతమంది మహిళలు వైద్య వృత్తి నుంచి తాత్కాలికంగా లేదా శాశ్వతంగా తప్పుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ 2022లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, మెడికల్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మహిళల్లో సుమారు 17 నుంచి 20 శాతం మంది వివిధ కారణాలతో యాక్టివ్ ప్రాక్టీస్‌కు దూరమవుతున్నారు. ఇది దేశానికి మానవ వనరుల నష్టంగా మారుతోంది. మహిళా వైద్యుల ప్రాధాన్యం కేవలం వైద్య సేవలకే పరిమితం కాదు. ఆరోగ్య విధానాల రూపకల్పన, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు, పరిశోధన రంగాల్లోనూ వారి పాత్ర కీలకమైనది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు చెబుతున్నట్లుగా, మహిళల నాయకత్వం ఉన్న ఆరోగ్య సంస్థలు ప్రజల అవసరాలకు మరింత సున్నితంగా స్పందిస్తాయి. భారత్‌లోనూ జాతీయ ఆరోగ్య మిషన్, మాతృ?శిశు ఆరోగ్య పథకాలు, పోషణ అభియాన్ వంటి కార్యక్రమాల్లో మహిళా వైద్యులు, ప్రజారోగ్య నిపుణులు కీలక నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారు. అయినప్పటికీ, మెడికల్ కాలేజీల డీన్‌లు, హాస్పిటల్ డైరెక్టర్లు, పాలసీ మేకింగ్ బోర్డుల్లో మహిళల సంఖ్య ఇంకా తక్కువగానే ఉంది. నేషనల్ మెడికల్ కమిషన్ గణాంకాల ప్రకారం, ఉన్నత పరిపాలనా హోదాల్లో మహిళల వాటా 15 శాతం లోపే ఉండటం గమనార్హం. గ్రామీణ పట్టణ విభజన కూడా మహిళా వైద్యుల విషయంలో ఒక ముఖ్యమైన అంశం. పట్టణ ప్రాంతాల్లో మహిళా వైద్యుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో వారి లభ్యత ఇంకా తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 3న జరుపుకునే జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం ఒక ఆచార కార్యక్రమంగా కాక, ఆత్మపరిశీలన దినంగా మారాల్సిన అవసరం ఉంది. మహిళా వైద్యుల సేవలను గౌరవించడమే కాకుండా, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు విధానపరమైన పరిష్కారాలు చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, వైద్య సంస్థలు, సమాజం మీద ఉంది. సురక్షిత పని వాతావరణం, సమాన అవకాశాలు, నాయకత్వ స్థాయిల్లో ప్రాతినిధ్యం, కుటుంబానికి అనుకూలమైన విధానాలు అమలు చేసినప్పుడే మహిళా వైద్యుల పూర్తి సామర్థ్యం దేశానికి ఉపయోగపడుతుంది.భారతదేశం ఆరోగ్య సూచికలలో సాధించిన పురోగతి వెనుక మహిళా వైద్యుల శ్రమ అప్రతిహతంగా ఉంది. మాతృమరణాల తగ్గుదల నుంచి శిశు ఆరోగ్య మెరుగుదల వరకు, పోషణ లోపాల నివారణ నుంచి వ్యాధి నిరోధక కార్యక్రమాల విజయాల వరకు ప్రతి చోటా మహిళల ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. వారి సేవలు లేకుండా 'సర్వసౌఖ్య సమాజం' అనే లక్ష్యం అసంపూర్ణమే. కాబట్టి జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం మనకు ఇచ్చే సందేశం స్పష్టమైనది. వైద్యం అనే సేవా రంగంలో మహిళలు కేవలం భాగస్వాములు కాదు, మార్పుకు దిశానిర్దేశకులు. సేవ, శాస్త్రం,

# జీహెచ్ఎంసీ విస్తరణతో.. రెవెన్యూ చట్టాలపై ప్రభావం

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్‌ని ఓఆర్ఆర్‌కు ఇవతల, అవతల ఉన్న వాటిని జీహెచ్ఎంసీలో కలుపుతూ, అసెంబ్లీ, గవర్నర్ ఆమోదంతో బిల్లు చట్టంగా మారింది. ఇందులో అత్యధిక విలువ గల భూములున్న 7 మున్సిపల్ కార్పొరేషన్స్ అయిన బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, పీర్జాదీగూడ, జవహర్‌నగర్, నిజాంపేట్.. 20 మున్సిపాలిటీలు అయిన ఆదిబట్ల, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయాంజాల్, మణికొండ, నార్సింగి, పెద్ద అంబర్ పేట్, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్ల పోచంపల్లి, తూకుంట, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్‌లు ఉన్నాయి. వ్యవసాయ భూములను, వ్యవసాయేతర పనులకు వినియోగించాలంటే దానికి కన్వర్షన్ ట్యాక్స్ కట్టాలి.. గతంలో అయితే నాలా చట్టం 1963, భూమి వినియోగాన్ని బట్టి అంటే, రెసిడెన్షియల్, ఇండస్ట్రీస్, కమర్షియల్ ట్యాక్స్ ప్రతీ సంవత్సరం వసూల్ చేసేవారు.. దానికి బదులుగా వన్ టైం ట్యాక్స్‌గా నాలా చట్టం-2006 రూపొందించడం, దాని ప్రకారం, వ్యవసాయ భూములను ఇతర వ్యవసాయేతరానికి వినియోగించాలంటే దానిని కన్వర్షన్ చేసుకోవడం తప్పనిసరి. దానికి చట్టం వచ్చిన మొదట్లో బేసిక్ వ్యాల్యూకు 9 శాతం కన్వర్షన్ ట్యాక్స్ వసూల్ చేసేవారు.. అందుకు చట్ట ప్రకారం సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి కన్వర్షన్ ఉత్తర్వులు జారీ చేసేవారు. తర్వాత 9 శాతం నుండి 3 శాతానికి కుదించడం జరిగింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత జీవో నెం 147 తేదీ: 16/12/2020 నాడు చట్టంలో సెక్షన్ 4(1)కు కన్వర్షన్ ట్యాక్స్‌కు అమెండ్‌మెంట్ చేశారు.. దాని ప్రకారం, ఒకవేళ వ్యవసాయ భూములు జీహెచ్ఎంసీ పరిధిని దాటి ఉన్న భూములకు బేసిక్ వ్యాల్యూలో 3 శాతం ట్యాక్స్‌ని ఫిక్స్ చేయడం, మళ్లీ గత సంవత్సరం ఆగస్ట్ 2025లో పై ట్యాక్స్‌ని జీహెచ్ఎంసీ పరిధిలోని వాటికి 3 శాతం గాను, జీహెచ్ఎంసీ పరిధిని దాటి ఉన్న వాటికి 5-6 శాతం బేసిక్ వ్యాల్యూ ట్యాక్స్‌గా నిర్ణయించడం, అలాగే యాక్ట్ 19/2021 ద్వారా కన్వర్షన్ ఉత్తర్వులు జారీ చేసే అధికారం ఆర్‌డీఓల నుండి తాహ సీల్దార్‌లకు బదలాయించడం ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా తాహసీల్దార్‌లు నిర్ణయించిన ఫీజుల ప్రకారం కన్వర్షన్ ప్రొగ్రెస్‌ను జారీ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించడం ద్వారా ఎంతో విలువైన, రియల్ ఎస్టేట్ బూమ్ కలిగిన 27 ఐఃః (అర్బన్ లోకల్ బాడీ)ల వ్యవసాయ భూములను కన్వర్షన్ చేయాలంటే



దాని ట్యాక్స్‌ని 5 శాతం నుండి 3 శాతంకు తగ్గించడం ద్వారా రాష్ట్ర ఖజానాపై ప్రభావం పడుతుంది. అంతేగాక ప్రస్తుతం ధరణి తర్వాత భూ భారతి చట్ట ప్రకారం జాయింట్ రిజిస్ట్రార్ లాగా తాహసీల్దార్‌లు ఉన్నారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908 ప్రకారం, డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చెయ్యడంలో చట్ట ప్రకారం వసూలు చేయాల్సిన స్టాంప్ డ్యూటీలో పోర్టల్ అవకతవకలు జరిపే రాష్ట్ర ఖజానాకు కొన్ని వందల కోట్ల రూపాయలకు గండి కొట్టారని ఆరోపణలు వచ్చాయి.. దానిపై విచారణ జరుపుతారన్న సమయంలో ప్రస్తుతం తాహసీల్దార్‌లు అగ్రికల్చర్ నుండి నాన్ అగ్రికల్చర్ కన్వర్షన్‌తో కూడా సరైన ట్యాక్స్ వసూల్ చేశారా లేదా? అన్నది కూడా ఆడిట్ చేయవలసి ఉన్నది. ఎందుకంటే గత జీహెచ్ఎంసీ పరిధిలో వ్యవసాయ భూముల విస్తీర్ణం తక్కువ ప్రస్తుతం విలీనం అయిన 27 అర్బన్ లోకల్ బాడీలలో వ్యవసాయ భూముల విస్తీర్ణం ఎక్కువ కాకుండా అధిక ధరలు గల్లి ఉండి, రియల్ ఎస్టేట్ అనేది ప్రాంతాలలో ఎక్కువ ఉండటం, ఒక దిక్కు ట్యాక్స్ గతం తక్కువ కావడం దానిపై సరైన ఆడిట్ లేకపోవడం, తహసీల్దార్‌లు కూడా అసలు చట్ట ప్రకారం ట్యాక్స్ కట్టారా? లేదా అన్నది ఎంక్వైరీ చెయ్యకపోవడం లాంటి సంఘటనల వలన వాటిపై కూడా రాష్ట్ర ప్రభుత్వం తగు దృష్టి పెట్టవలసి ఉన్నది. ఇకపోతే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం సెక్షన్-3 (7) ప్రకారం నోటిఫైడ్ అయిన అర్బన్ ఏరియాతో వ్యవసాయేతర భూములకు 'భూ భారతి' చట్టం వర్తించదని స్పష్టంగా చెప్పింది. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రాంతాలలోనూ (అర్బన్) వ్యవసాయేతర భూములను నోటిఫైడ్ చేయకపోవడం యాక్ట్ వచ్చి సంవత్సరంపైన దాటినా, ప్రస్తుతం 27 ఐఃఃలోని ప్రాంతాలను జీహెచ్ఎంసీతో విలీనం చెయ్యడంతో అక్కడి వ్యవసాయ భూములను కూడా అర్బన్ ఏరియాగా నోటిఫై చేసే అవకాశం ఉంది. తద్వారా అక్కడి రైతులు వారి వ్యవసాయ భూములకు 'భూ భారతి' చట్టం అమలు కాకపోయే అవకాశం ఉంది. తద్వారా అక్కడి రైతులు తమ వ్యవసాయ భూములకు భూ భారతి చట్టం అమలు కాక, దానితో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం సెక్షన్ -3(7) ప్రకారం అర్బన్ ప్రాంతాలను, అందులోని వ్యవ సాయేతర భూముల వివరాలు నోటిఫై చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించడం, నాలా కన్వర్షన్ ట్యాక్స్ పైన కూడా తగు ఉత్వర్వులు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిక్కుగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తారని ఆశిస్తూ..

# బహుళ జాతి సంస్థల ఆర్థిక ఆధిపత్యం

నేడు ప్రపంచంలో బహుళజాతి సంస్థల ఆర్థిక ఆధిపత్యం కొనసాగుతున్నది. ఈ ఆధిపత్యంలో అమెరికా సంస్థలు అగ్రస్థానంలో ఉన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో సామ్రాజ్యవాద శక్తి కింద ఉన్న అనేక ప్రాంతాలు స్వయం పాలన పొందాయి. అమెరికా, దాని దిగ్గజ సంస్థల ద్వారా అతిపెద్ద పారిశ్రామిక శక్తిగా అవతరించింది. ఈ కార్పొరేట్లు తమ అనుబంధ సంస్థల ద్వారా వెనుకబడిన దేశాలకు మూలధనం ఎగుమతి చేయడం ప్రారంభించాయి. అమెరికా ఇప్పుడు దాని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ) ద్వారా మూలధనాన్ని ఎగుమతి చేసే అత్యంత ఆధిపత్య దేశంగా మారింది. బహుళజాతి సంస్థలకు లాభాలు పెంచుకునే ఉద్దేశమే ప్రధానమైంది. లాభాలను తమ దేశాలకు తరలించుకుపోవడం, రాయిల్టీ చెల్లింపులు, కమిషన్లు, సాంకేతిక కన్సల్టెన్సీ రుసుముల ద్వారా బహుళజాతి సంస్థలు దోపిడీ కొనసాగుతున్నది. ఇప్పుడు బహుళజాతి సంస్థల ఆర్థిక దోపిడీని నయా వలస వాదం లేదా నయా సామ్రాజ్యవాదంగా వెనుకబడిన దేశాలకు విస్తరింప చేశారు. తమ శాఖల అనుబంధ సంస్థల ద్వారా వివిధ దేశాల పారిశ్రామిక, మార్కెటింగ్ ప్రాంతాల్లో తమ కార్యక్రమాలను విస్తరించుకుంటాయి. అనేక రంగాల్లో పెద్ద ఎత్తున ఉత్పత్తులు చేస్తూ అనేక దేశాలపై వ్యాపార వ్యూహాన్ని విస్తరిస్తాయి. 1990 ల ప్రారంభంలో 37 వేల బహుళజాతి కంపెనీలు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను ఆక్రమించాయి. ఈ కంపెనీలు భారీ మొత్తంలో ఆర్థిక వనరులు కలిగి ఉన్నాయి. 200 వందల అగ్రశ్రేణి బహుళజాతి కంపెనీలు (ఎంఎన్‌సి) సంపాదించిన ఆదాయం 1982లో 3,046 బిలియన్ల డాలర్ల నుండి 1992 నాటికి 5,862 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ కాలంలో ప్రపంచ జిడిపిలో బహుళజాతి సంస్థల వాటా 24.2% నుండి 26.8%కి చేరింది. 1992 లో బహుళజాతి సంస్థల మొత్తం లాభాలు 73.8 బిలియన్ డాలర్లు. ఇందులో అతిపెద్ద 10 బహుళజాతి సంస్థల వాటా 38.8 బిలియన్ డాలర్లు. (అంటే 47%.) నేడు ప్రపంచంలో బహుళజాతి సంస్థలు సంఖ్య 60 వేలు దాటింది. 'స్వాతంత్ర్యం' వచ్చిన దగ్గర నుంచి ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి ముఖ్యంగా అమెరికా నుంచి విదేశీ సహకారాల రూపంలో బహుళజాతి సంస్థలు భారతదేశంలోకి ప్రవేశించాయి. దేశపాలకులు వాటిని ఆహ్వానించారు. భారత ఆర్థిక వ్యవస్థలోకి బహుళజాతి సంస్థలు ప్రవేశించడం, దేశ ఆర్థిక వ్యవస్థపై దాని దుష్ప్రభావం ఎడల భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పాలకుల విధానాల వల్ల నేడు భారత ఆర్థిక వ్యవస్థపై బహుళజాతి సంస్థల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. 1970లో కూడా అత్యున్నత స్థానంలో ఉన్న కంపెనీల ఆస్తులలో దాదాపు 37.7% బహుళజాతి సంస్థల నియంత్రణలో ఉంది. పారిశ్రామిక లైసెన్సింగ్ విధాన విచారణ కమిటీ అంచనాల ప్రకారం 1966 లో భారతదేశంలో 10 కోట్ల రూపాయల అంతకంటే




ఎక్కువ విలువైన ఆస్తులతో దాదాపు 112 బహుళజాతి సంస్థలు పని చేశాయి. ఈ కంపెనీల్లో 48 కంపెనీలు విదేశీ శాఖల లేదా విదేశీ కంపెనీల భారతీయ అనుబంధ సంస్థలు, 14 ఇతర కంపెనీలు భారీ రుణాలు, ఈక్విటీ మూలధనం కలిగి ఉన్నాయి. వీటిని విదేశీ కంపెనీలు నియంత్రించాయి. ఈ 62 కంపెనీలకు దాదాపు 1,370 కోట్ల ఆస్తులు ఉన్నాయి. భారతదేశంలో పని చేస్తున్న దిగ్గజ కంపెనీల మొత్తం ఆస్తుల్లో 54%గా ఉంది. మిగిలిన ఇతర కంపెనీలూ విదేశీ ఆధిపత్యంలోనే ఉన్నాయి. 1960 ల మధ్య కాలంలో పాశ్చాత్య విదేశీ మూలధనం దేశంలోని పెద్ద వ్యాపారాలపై ఆధిపత్యం కలిగి ఉంది. భారతదేశంలోని బహుళజాతి సంస్థల ముఖ్యమైన లక్షణం ఏమిటంటే, అవి భారత ఆర్థిక వ్యవస్థ వనరుల్లోనే ఎక్కువ భాగాన్ని సేకరిస్తున్నాయి. సుదీప్ చౌదరి 1956 నుంచి 1975 సంవత్సరం వరకు 50 అతిపెద్ద విదేశీ అనుబంధ సంస్థల నమూనాలను తీసుకుని బహుళజాతి ఆర్థిక వనరులపై అధ్యయనం చేశాడు. ఈ కంపెనీల మొత్తం ఆర్థిక వనరుల్లో 5.4% మాత్రమే విదేశీ వనరుల ద్వారా అందించబడిందని మిగిలిన 94.6% భారతదేశ వనరుల ద్వారా అందించబడిందని ఆయన అధ్యయనం వెల్లడించింది. బహుళజాతి కార్పొరేట్ సంస్థలు భారతదేశం నుంచి పెద్ద ఎత్తున లాభాలు తరలించుకుపోతున్నాయి. 2020-21 లో 2 లక్షల, 50 వేల కోట్ల రూపాయలుగా ఉన్న కార్పొరేట్ లాభాలు 2024 -25లో 7 లక్షల, వెయ్యి కోట్ల రూపాయలకు చేరాయి. ఈ విషయాన్ని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించింది. దేశంలో సంవత్సర కాలంలో కార్పొరేట్ సంస్థల పన్నుల కంటే వాటి యజమానుల వ్యక్తిగత పన్నులు మించిపోయాయి. 2020- 21 నుంచి 2025 మధ్య కాలంలో బహుళజాతి సంస్థల లాభాలు మూడింతలు పెరిగినట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. దేశంలో ఆర్థిక అసమానతల ముఖ చిత్రాన్ని కార్పొరేట్ల లాభాలు బహిరంగ పరుస్తున్నాయి. దేశం మొత్తం జనాభాలోని 10% మంది వద్ద 77% సంపద పోగుబడి ఉంది. ఆక్స్‌ఫాం నివేదిక ప్రకారం 2017లో దేశ సంపదలో 73% సంపద 1% సంపన్నులకు చేరింది. కటికి పేదవారైన 67 కోట్ల ప్రజల్లో సగం మంది ఆస్తిలో కేవలం 1% పెరుగుదల మాత్రమే ఉంది. కార్పొరేట్ల సంపద పెరుగుదలతోపాటు ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున రాయితీలతోపాటు రుణాల రద్దు చేస్తున్నది. ఆర్‌బిఐ ఇచ్చిన డేటా ప్రకారం 2014- 2024 వరకు భారతీయ బ్యాంకులు మొండి బకాయిల పేరుతో రూ. 16,61,310 కోట్ల కార్పొరేట్ల రుణాలు రద్దు చేశాయి. ఇవి కాక 2024 -25 ఆర్థిక సంవత్సరంలో రూ. 91,260 కోట్ల రూపాయల బకాయిలు రద్దు చేశాయి. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి దేశపాలకులు సామ్రాజ్యవాద ప్రయోజనాలు కాపాడుతూ, బహుళజాతి సంస్థల ప్రవేశానికి గేట్లు బార్ల తెరిచారు. ఫలితంగా బహుళజాతి సంస్థల ఆర్థిక ఆధిపత్యం, వాటి దోపిడీ, సంపద తరలింపు దేశం నుంచి పెద్ద ఎత్తున కొనసాగుతున్నది. మోడీ ప్రభుత్వం కూడా వాటి ప్రయోజనాలకు అనుగుణమైన విధానాలు అమలు జరుపుతున్నది. బహుళజాతి సంస్థల దోపిడీకి, దేశ సంపద తరలింపుకి,మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారత ప్రజలు ఉద్యమించాలి.

# తెలుగు రాష్ట్రాలకు 'గేమ్ ఛేంజర్'గా హైస్పీడ్ రైళ్లు

దేశంలో ఇకపై హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కి.మీ వేగంతో పరుగులు పెడతాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. "హైదరాబాద్ నుంచి చెన్నై, పుణె, బెంగళూరుకు 3హైస్పీడ్ రైళ్లు వేస్తాం. దీనితో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో, పుణెకు 1.55 గంటల్లో, చెన్నైకు 2.55 గంటల్లో చేరుకోవచ్చు. హైస్పీడ్ కారిడార్‌తో ఏపీ-తెలంగాణ-తమిళనాడు మధ్య ఆర్థిక, వైద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందుతాయి. హైస్పీడ్ రైళ్లు తెలుగు రాష్ట్రాలకు గేమ్ ఛేంజర్‌గా మారతాయి" అని వైష్ణవ్ తెలిపారు. అలాగే అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో రూ.72,468 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు చేపడతామని వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం కొత్త రైల్వే ప్రాజెక్టులు, వంతెనల గురించి సర్వే జరుగుతోందన్నారు. భూటాన్‌కు అనుసంధాన ప్రాజెక్టులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

**అండర్‌గ్రౌడ్ రైల్వే ట్రాక్**

బంగాల్‌లోని సిలిగురి మీదుగా ఈశాన్య ప్రాంతాన్ని భారత్‌తో కలిపే ఈ ఇరుకైన భూభాగాన్ని 'చికెన్స్ నెక్' అని పిలుస్తారు. ఇది భారత్‌కు చాలా వ్యూహాత్మక ప్రాంతం. అందుకే భారత్‌తో ఈశాన్య రాష్ట్రాలను అనుసంధానం చేసేందుకు 40 కి.మీ మేర భూగర్భ రైల్వే ట్రాకుల నిర్మాణానికి కేంద్రం ప్రణాళిక వేసిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇందుకోసం బంగాల్‌లోని 40 కి.మీ వ్యూహాత్మక కారిడార్‌లో భూగర్భ రైల్వే ట్రాకులను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ కారిడార్ ఈశాన్య భారత దేశాన్ని దేశంలోని మిగిలిన ప్రాంతాలతో అనుసంధానిస్తుందని చెప్పారు.

"ఈశాన్య రాష్ట్రాలను భారత్ ప్రధాన భూభాగంతో కలిపే 40



కి.మీ వ్యూహాత్మక కారిడార్ కోసం ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయి. అక్కడ భూగర్భ రైల్వే ట్రాక్‌లను నిర్మించడంతో పాటు, ప్రస్తుతం ఉన్న ట్రాక్‌లను నాలుగు లైన్ల మార్గాలుగా మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. "

ఈ ప్రాజెక్టు వివరాలను ఈశాన్య సరిహద్దు రైల్వే (ఎన్ఆర్ఎఫ్) జనరల్ మేనేజర్ చేతన్ కుమార్ శ్రీవాస్తవ చెప్పారు. ఈ భూగర్భమార్గం బంగాల్‌లోని తీన్ మైల్ హాట్, రంగపాణి రైల్వే స్టేషన్ల మధ్య ఉంటుందని ఆయన తెలిపారు. భద్రత దృష్ట్యా ఈ భూగర్భ మార్గం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.

**హైస్పీడ్ రైలు కారిడార్స్ ఇవే**

హైదరాబాద్ సహా ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఆదివారం ప్రకటించారు. ప్రస్తుతం ముంబయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్, అనేక రాష్ట్రాలు, జిల్లాలను కలిపే తూర్పు, పశ్చిమ రవాణా కారిడార్ల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా బంగాల్‌లోని డాంకునీ, గుజరాత్‌లోని సూరత్ మధ్య కొత్త రవాణా కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. అలాగే కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లు, రానున్న ఐదు సంవత్సరాల్లో 20 జాతీయ జలమార్గాల కార్యాచరణను ప్రతిపాదించారు.

ముంబయి-పుణె
పుణె-హైదరాబాద్
హైదరాబాద్-బెంగళూరు
హైదరాబాద్-చెన్నై
దిల్లీ-వారణాసి
వారణాశి -సిలిగుడి
చెన్నై- బెంగళూరు

'పర్యావరణపరంగా సుస్థిర ప్రయాణికుల వ్యవస్థను ప్రోత్సహించేందుకు ఏడు హైస్పీడ్ రైలుకారిడార్లను అభివృద్ధి చేయబోతున్నాం. అవి నగరాల మధ్య గ్రోత్ కనెక్టర్లుగా ఉంటాయి. వీటిద్వారా ప్రధాన ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాల మధ్య అనుసంధానం పెరుగుతుంది. ఇవి ప్రయాణ సమాయాన్ని కుదిస్తాయని, రోడ్డు మార్గం, ఇప్పటికే ఉన్న రైలు నెట్‌వర్క్‌లో రద్దీని తగ్గిస్తాయి. ఇప్పుడు టైర్-2, టైర్-3 నగరాలపై దృష్టి సారిస్తాం. టెంపుల్ టౌన్లపై కూడా. వాటికి ఆధునిక మౌలిక సదుపాయాలు, కనీస సదుపాయాల కల్పన, వాటి సామర్థ్యాన్ని పెంపునకు వచ్చే ఐదేళ్లలో రూ.5వేల కోట్లు వ్యయం చేసేందుకు ప్రతిపాదిస్తున్నాం. ఛాలెంజింగ్ పద్ధతిలో ఆ ప్రణాళికల అమలు కోసం సంస్కరణ, ఫలితాల ప్రాతిపదికన ఆర్థిక మెకనిజం ఏర్పాటు చేస్తున్నాం' అని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# తమ మాటల్ని వినలేదు.. తమను అవమానించారు

ఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. సర్ విషయంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను కలిసి మాట్లాడేందుకు ప్రయత్నించగా.. ఆయన తమ మాటల్ని వినలేదని, తమను అవమానించారని మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఈసీ తీరుపై మండిపడ్డారు.

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల సంఘం 'సర్' పేరిట ఓటర్ల రివ్యూ చేపట్టి.. లక్షల సంఖ్యలో ఓటర్లను తొలగించింది. ఈ నేపథ్యంలో సర్ ద్వారా కలిగిన నష్టంపై వివరించేందుకు, ఫిర్యాదు చేసేందుకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సోమవారం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిశారు. అనంతరం, మమతా బెనర్జీ.. సీఈసీ వ్యవహార శైలిపై విరుచుకుపడ్డారు. ఈసీతో సమావేశం నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో మమత ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎల్‌కే అద్వానీ గారిని గౌరవిస్తాను. ఆయన తన తల్లిదండ్రుల జనన ధృవీకరణ పత్రాలను అందించగలరా అని అడుగుతున్నాను. 'సర్' పొంతన లేనిది. తప్పుల తడకగా




ఉంది, అసంబద్ధమైనది. ఈ ఎన్ఆర్‌సీ కారణంగా బీఎల్ఓలతో సహా 150 మందికి పైగా మరణించారు. నేను నా వెంట 100 మందిని తీసుకువచ్చాను. వారిలో కొందరిని ఓటర్ల జాబితాలో చనిపోయినట్లు ప్రకటించారు. కానీ వారు సజీవంగా ఇక్కడే ఉన్నారు' అని చెప్పుకొచ్చారు. సర్ విషయంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను కలిసి మాట్లాడేందుకు ప్రయత్నించం. ఆయన మా మాటల్ని వినలేదు.. మమ్మల్ని అవమానించారు. 'సర్' వల్ల పశ్చిమ బెంగాల్‌లో చాలా కుటుంబాలు ఇబ్బందిపడ్డాయి. కొందరు సరైన డాక్యుమెంట్లు ఇవ్వలేకపోవడంతో ఓటరు జాబితాలో పేర్లు కోల్పోయారు. ఇంకొందరి ఓట్లు రకరకాల కారణాల వల్ల తొలగించారు అని అన్నారు. అయితే, మమత చేసిన ఆరోపణలను ఈసీ వర్గాలు ఖండించాయి. టీఎంసీ ఎమ్మెల్యేలు తమతో అనుచితంగా ప్రవర్తించారని, సీఈసీ చెప్పేది వినిపించుకోలేదని అధికారులు తెలిపారు. మమత ప్రశ్నలకు సీఈసీ సరిగ్గానే స్పందించారని కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై బీజేపీ కూడా స్పందించింది. మమతా బెనర్జీది అంతా డ్రామా అంటూ కొట్టిపారేసింది. బీజేపీ నేత సువేందు అధికారి మాట్లాడుతూ మమతపై విమర్శలు గుప్పించారు. గంటసేపు ఈసీ ఆఫీసులో ఉండి, మాట్లాడి, సమావేశాన్ని బహిష్కరించానని చెప్పడం ఏంటని ఆయన విమర్శించారు. లోపల జరిగిందొకటి.. బయట మమత చెప్పిందొకటి అన్నారు. డ్రామా నడిపారని, పోలీసుల్ని ఇందులోకి లాగడం సరికాదని సూచించారు.

# ఉపాధి హామీ చట్టంలో ఉపాధికి గ్యారంటీ

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎన్ఆర్ఈజీఏ) ఉపాధికి గ్యారంటీ ఇస్తే, దాని స్థానంలో మోదీ సర్కారు తెచ్చిన కొత్త చట్టం అధికార కేంద్రీకరణకే గ్యారంటీ ఇస్తోందని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఉపాధి హామీ చట్టం లక్ష్యాలకు తూట్లు పొడిచేలా 'వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ చట్టం- 2025' ఉందని ఆయన ఆరోపించారు. నేటికి (ఫిబ్రవరి 2) సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా బద్నాపల్లి గ్రామంలో ప్రారంభమైన ఉపాధిహామీ పథకం విప్లవాత్మకమైందన్నారు. తొలి ఉపాధి హామీ కార్డును ఆ ఊరికి చెందిన దళిత మహిళ చీమల పెద్దక్క అందుకుందని జైరాం రమేశ్ తెలిపారు. ఈమేరకు సోమవారం ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు.

**పని దినాల కేటాయింపు కేంద్రం చేతిలోకి**

'ఇకపై దేశంలోని ఏయే జిల్లాలకు ఎన్నెన్ని ఉపాధి హామీ పని దినాలను కేటాయించాలి అనేది దిల్లీలోని మోదీ సర్కారే డిసైడ్ చేస్తుంది. ప్రజల డిమాండ్‌ను, అవసరాలను ఈ సర్కారు పట్టించుకోదు. కేవలం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా పనిదినాలను కల్పిస్తారు. వ్యవసాయ సీజన్‌లోని దాదాపు రెండు నెలల పాటు ఈ స్కీం అమల్లో ఉండదు. ఇది ఎంతోమంది గ్రామీణ నిరుపేదలకు బ్యాడ్ న్యూస్. దీనివల్ల ఆ రెండు నెలల వ్యవధిలో వారు వ్యవసాయ పనులు చేసినా, న్యాయమైన వేతనాలను అడిగి తీసుకునే



పరిస్థితి ఉండదు. ఇకపై ఉపాధి హామీ పథకంలో గ్రామ పంచాయతీల పాత్ర కూడా ఉండదు. నేరుగా మోదీ సర్కారే అన్నీ నిర్ణయిస్తుంది. రాష్ట్రాలు ఇక నుంచి ఈ పథకం ఖర్చుల్లోని 40 శాతం భాగాన్ని భరించాల్సి ఉంటుంది. చాలా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి బాగా లేదు. కొన్ని రాష్ట్రాలు ఈ 40 శాతం నిధులను ఇవ్వడం ఆపేసే ముప్పు సైతం ఉంది' అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**ఇప్పుడు పని కోసం డిమాండ్ చేయలేరు**

'రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 స్ఫూర్తితో ఉపాధి హామీ పథకం చట్టాన్ని గతంలో కాంగ్రెస్ సర్కారు చేసింది. దీని ప్రకారం ప్రతి సంవత్సరం కనీస ఉపాధి పనిదినాలను పొందడం దేశ ప్రజల హక్కు. పనిని కల్పిస్తాం అనేది ప్రభుత్వ హామీ మాత్రమే కాదు. అది ప్రజా డిమాండ్ ఆధారిత చట్టపరమైన గ్యారంటీ. అంటే పని కోసం ప్రభుత్వాన్ని ప్రజలు డిమాండ్ చేయొచ్చు. కాంగ్రెస్ హయాంలో ఉపాధి హామీ పనులను గ్రామపంచాయతీల స్థాయిలో ఎంపిక చేసేవారు. ప్రజలు తమ డిమాండ్‌ను గ్రామ పంచాయతీలకు చెప్పుకునే అవకాశం ఉండేది. మోదీ సర్కారు తెచ్చిన కొత్త చట్టం వల్ల ఇకపై ఆ అవకాశం ఉండదు. ఎందుకంటే అంతా దిల్లీలోనే డిసైడ్ అవుతుంది. అప్పట్లో ఉపాధి హామీ పథకం వ్యయాల్లో రాష్ట్రాలు కేవలం 10 శాతం భాగాన్నే భరించేవి. దేశంలో జరిగిన ఉపాధి హామీ పనులపై గ్రామ పంచాయతీల స్థాయిలో సామాజిక తనిఖీలు జరిగేవి. వీటిపై అత్యున్నత స్థాయిలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) ద్వారా ఆడిట్‌లు నిర్వహించేవారు' అని జైరాం రమేశ్ తెలిపారు.

**180 కోట్ల పనిదినాలు- 10 కోట్ల ప్రజా ఆస్తులు**

'గత రెండు దశాబ్దాల వ్యవధిలో ఉపాధి హామీ పథకం ద్వారా 180 కోట్ల పనిదినాలను దేశ ప్రజలు పొందారు. ప్రత్యేకించి గ్రామీణ మహిళలు ఈ పథకం వల్ల ఉపాధి అవకాశాలను పొందారు. దీని ద్వారా చేపట్టిన పనుల ఫలితంగా దేశంలో దాదాపు 10 కోట్ల ప్రజా ఆస్తులు ఏర్పడ్డాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజల వలసలు గణనీయంగా తగ్గాయి. పర్యవసానంగా గ్రామ పంచాయతీలు బలోపేతమై, గ్రామీణ పేదలు పనిచేసే ప్రదేశాల్లో అధిక వేతనాలను డిమాండ్ చేసే పరిస్థితి వచ్చింది' అని జైరాం రమేశ్ చెప్పారు

## తమ టీవీకే పార్టీయే టాప్ ఇంజిన్

తమిళనాడులో అధికార డీఎంకే తమ రాజకీయ ప్రత్యర్థి అని నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్ అన్నారు. బీజేపీ డబ్బా ఇంజిన్ అయితే, డీఎంకే రిపేర్ ఇంజిన్ అన్నారు. తమ టీవీకే పార్టీయే టాప్ ఇంజిన్ అంటూ చెప్పుకొచ్చారు. పార్టీ మూడో వార్షికోత్సవం సందర్భంగా సోమవారం జరిగిన సమావేశంలో విజయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా తమ పార్టీ తమిళుల కన్నీళ్లు తుడుస్తుందని విజయ్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో విజయ్ మాట్లాడారు. "అప్పట్లో ప్రజల కన్నీళ్లు తుడిచేందుకే నటుడు ఎంజీఆర్.. ఏఐఏడీఎంకేను స్థాపించారు. ఇప్పుడు మళ్లీ ప్రజలు కన్నీళ్లలో ఉన్నారు. మేం కూడా ప్రజల కన్నీళ్లు తుడుస్తాం. అన్నీ పొత్తులో ఉండే పార్టీలే. తమిళనాడులో డీఎంకేను అడ్డుకునే సత్తా ఒక్క టీవీకేకు మాత్రమే ఉంది. మూడు లేదా నాలుగు ఫ్రంట్లు ఏర్పడ్డా టీవీకే విజయం సాధిస్తుంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఎంజీఆర్‌ను అవమానించారు. అది కొందరు చేసే పని. మమల్ని విమర్శించినా వాళ్లను విమర్శించినట్లే. మేం డీఎంకే ప్రశ్నిస్తాం. వ్యతిరేకిస్తాం. టీవీకేకు ఒంటరిగానే గెలిచే సత్తా ఉంది" అని విజయ్ అన్నారు. తమిళనాడులో వచ్చే ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ పోటీలో టీవీకే ఒంటరిగా వెళ్తుందా లేక పొత్తుతో వెళ్తుందా అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఏఐఏడీఎంకేతో పొత్తు కోసం చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అందుకే విజయ్.. ఆ పార్టీపై పెద్దగా విమర్శలు చేయడం లేదు. బీజేపీ, డీఎంకేపై మాత్రమే విమర్శలు చేస్తున్నారు.

## ఏకంగా గల్లీ అంతటా విద్యుత్ సరఫరా బంద్

**పదేళ్ల నుంచి చెల్లించని బిల్లులు- రూ.లక్ష వరకు బకాయిలు!**

**పవర్ లేక అవస్థలు పడుతున్న కాలనీవాసులు**

**బిల్లు చెల్లించని వారిలో పేదలే కాదు ధనవంతులు కూడా!**

కొన్నిసార్లు డబ్బులు లేక, మరిచిపోయి విద్యుత్ బిల్లు చెల్లింపులు చేయడం ఆలస్యం అవుతుంది. ఇచ్చిన గడువులోపు బిల్లులు చెల్లించకపోతే విసుగు చెందిన అధికారులు విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తారు. ఇదీ ప్రతి చోట జరిగేదే. కానీ మధ్యప్రదేశ్‌లో మాత్రం ఒక ఇంటికి కాకుండా, కార్మికుల నివాస సముదాయం మొత్తానికి విద్యుత్ సరఫరాను నిలిపివేసింది. ఎందుకు విద్యుత్ శాఖ అలాంటి నిర్ణయం తీసుకుందో కథనంలో తెలుసుకుందాం. జబల్‌పుర్‌లో కథోడా గ్రామంలో ప్రభాత్ నగర్ అనే కాలనీ ఉంది. 2015లో జబల్‌పుర్‌లో ఇంటర్-స్టేట్ బస్ టెర్మినల్ (ఐఎస్‌బీఎస్) నిర్మాణ సమయంలో చాలామంది ప్రజలు స్థలాలు ఆక్రమించుకుని ఇళ్లను నిర్మించుకున్నారనే ఆరోపణలు వెలువెత్తడంతో వారిని ప్రభాత్ నగర్‌కు తరలించారు. ఇందులో ఎక్కువ మంది కార్మికులు నివసిస్తున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అంటే ప్రధాన మంత్రి గృహ పథకం ద్వారా ఆ ఇళ్లు లభించాయి. ఇందులో 300కి పైగా ఇళ్లులు ఉన్నాయి. 2015లో విద్యుత్ శాఖ రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా చేసింది. కానీ ఈ నివాసితులు 2015 నుంచి వారి విద్యుత్ బిల్లులను చెల్లించడం లేదు. ప్రతి ఇల్లు రూ.50,000 నుంచి 1,00,000 మధ్య చెల్లించాల్సి ఉందని జబల్‌పుర్ విజయనగర్ డివిజన్‌లోని విద్యుత్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అమిత్ సక్సేనా తెలిపారు. మొదట నోటీసులు జారీ చేసి, తర్వాత కొంతమంది విద్యుత్ కనెక్షన్‌లను డిస్‌కనెక్ట్ చేసామని అన్నారు. అయితే, కొందరు తమ బిల్లులను చెల్లించడానికి ఇష్టపడలేదు, విద్యుత్తును నిలిపివేసిన తర్వాత, చట్టానికి విరుద్ధంగా విద్యుత్ సరఫరాను తిరిగి కనెక్ట్ చేశారు.

## మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవాణే

## తన పుస్తకంలోని వ్యాఖ్యలపై సభలో ఘాటు చర్చ

**న్యూఢిల్లీ :** మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవాణే తన పుస్తకంలో రాసుకున్న వ్యాఖ్యలను ఇవాళ రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రస్తావించారు. దీంతో లోక్‌సభలో రగడ నెలకొన్నది. ప్రచురణ కాని పుస్తకం నుంచి రాహుల్ వ్యాఖ్యలు చేస్తున్నారని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. కేంద్ర బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. అయితే చైనా అంశంపై మాజీ ఆర్మీ చీఫ్ నరవాణే తన పుస్తకంలో రాసుకున్న వ్యాఖ్యలను రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఓ మ్యాగజైన్‌లో ప్రచురించిన పేజీలను ఆయన సభలో చూపించారు. తన వాదనను నిజం చేసే రీతిలో ఆ ప్రస్తావన ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలను అధికార పక్షం వ్యతిరేకించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంశాఖ మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని.. ఇంతకీ రాహుల్ చెప్పున్న ఆ బుక్ పబ్లిష్ అయ్యిందా లేదా అని ప్రశ్నించారు.హౌజ్ రూల్స్‌ను రాహుల్ గాంధీ ఉల్లంఘించినట్లు రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ప్రచరణ జరగని పుస్తకాన్ని ఉద్దేశిస్తూ ఎలా వ్యాఖ్యానిస్తారని ఆయన ప్రశ్నించారు. ఆ పుస్తకంలో ఎంత వాస్తవం ఉందో ఎలా తెలుస్తుందని ఆయన అన్నారు. ఆ సమయంలో రాహుల్, రాజ్‌నాథ్ మధ్య వాగ్వాదం జరిగింది. చాలా విశ్వసనీయ సమాచారాన్ని తాను ప్రస్తావిస్తున్నట్లు రాహుల్ తెలిపారు. అయితే ఏ పుస్తకం నుంచి ఆ వ్యాఖ్యలను తీసుకున్నారో.. ఆ పుస్తకాన్ని సభలో ప్రవేశపెట్టాలని రాజ్‌నాథ్ డిమాండ చేశారు. ప్రతిపక్ష పక్ష నేత రాహుల్ ఆ బుక్‌ను సభలో ప్రవేశపెట్టాలని ఆయన అన్నారు.రాహుల్ గాంధీకి అండగా అఖిలేశ్ యాదవ్ మాట్లాడారు. చైనా అంశంపై చర్చించేందుకు రాహుల్‌కు అవకాశం ఇవ్వాలని అఖిలేశ్ కోరారు. చైనా అంశం చాలా సున్నితమైందని, సభలో ఆ అంశంపై సీరియస్‌గా చర్చ జరగాలన్నారు. జాతీయ భద్రత, విదేశీ విధానంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేతను అడ్డుకోరాదన్నారు. సభా వ్యవహారాలు సాగుతున్న సమయంలో మ్యాగిజైన్ లేదా వార్తాపత్రికల ఆర్టికల్స్‌ను సభ్యులు ప్రస్తావించరాదు అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అయితే ఇండో-చైనా సంబంధాలపై మాట్లాడే హక్కు తనకు ఉందని, ఏ నిబంధనలు తనను అడ్డుకోలేవని రాహుల్ గాంధీ అన్నారు. చైనాతో సంబంధాలపై మాట్లాడేందుకు ఏం రూల్స్ అడ్డు ఉన్నాయో చెప్పాలని రాహుల్ స్పీకర్‌ను కోరారు.

## జాతీయ భద్రతకు సంబంధించిన విషయం

## మాట్లాడుతుంటే అడ్డుకున్నారు

భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడిందనేది తాను చెప్పిన మాట కాదని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే తన పుస్తకంలో రాశారని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ పుస్తకం బయటకు వస్తే అసలు విషయాలు ప్రజలకు తెలిసిపోతాయనే భయంతో ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. పార్లమెంట్‌లో జాతీయ భద్రతకు సంబంధించిన విషయాన్ని మాట్లాడాలని యత్నిస్తే తనను అడ్డుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనేవి తాను చెప్పే మాటలు కాదని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడించారు. ఈ పుస్తకం బయటకు వస్తే అసలు విషయాలు ప్రజలకు తెలిసిపోతాయనే భయంతో ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం బయట మీడియాతో మాట్లాడిన రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. నరవణే రాసిన పుస్తకం పబ్లిష్ అయితే ప్రభుత్వ నేతలు మన సైన్యాన్ని ఎలా నిరాశపరిచారనే విషయాలు ప్రజలు తెలుసుకుంటారని రాహుల్ గాంధీ తెలిపారు. డోక్లాం అంశంలో ఆర్మీ మాజీ చీఫ్ రిటైర్డ్ జనరల్ ముకుంద్ నరవణే ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఏం మాట్లాడారో చెప్పేందుకు యత్నించానని పేర్కొన్నారు. అవి మాట్లాడితే అంతా తెలిసిపోయేదని తనను ఎందుకు మాట్లాడనివ్వట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు.

"నన్ను మాట్లాడనివ్వడం లేదు. నేను కేవలం రెండు మూడు వాక్యాలు మాత్రమే మాట్లాడాల్సి ఉంది. అవి మాట్లాడితే అంతా తెలిసిపోతుంది. కానీ నన్ను మాట్లాడనివ్వలేదు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయం. ఇవి ఆర్మీ మాజీ చీఫ్ చెప్పిన మాటలు. రాజ్‌నాథ్ సింగ్‌తో, ప్రధాని మోదీతో ఆయన జరిపిన సంభాషణ. నేను చెప్పేదల్లా ఒక్కటే, ఆర్మీ మాజీ చీఫ్ ఏం రాశారో, రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఆయనకు ఎలాంటి ఆదేశాలు ఇచ్చారో ఆ విషయాలను సభలో చెప్పాలనుకుంటున్నాను. ఎందుకు వాళ్లు ఇంతలా భయపడుతున్నారో అర్థం కావడం లేదు."

"ఇది నేను చెప్పింది కాదు, మాజీ ఆర్మీ చీఫ్ ఒక పుస్తకంలో రాశారు. అయితే, ఆ పుస్తకాన్ని ప్రచురించేందుకు అనుమతించడం లేదు. అది అలాగే పక్కకు పడిపోయింది. ఆర్మీ చీఫ్ దృక్కోణాన్ని వెల్లడిస్తుంది. అయినా ఆర్మీ చీఫ్ చెప్పినదానికి ఎందుకు భయపడుతున్నారు. దాని నుంచి మనం ఏదో ఒకటి నేర్చుకుంటాం. కచ్చితంగా, మనం ప్రధానమంత్రి, రాజ్‌నాథ్ సింగ్ గురించి మాత్రం ఏదో ఒకటి తెలుసుకుంటాం. అలాగే మన సైన్యాన్ని దేశ రాజకీయ నాయకత్వం ఎలా నిరాశపరిచిందో కూడా నేర్చుకుంటాం. నరవణే తన పుస్తకంలో ప్రధానమంత్రి, రాజ్‌నాథ్ సింగ్ గురించి స్పష్టంగా రాశారని నేను చెబుతున్నాను. అది ఒక వ్యాసంలో వచ్చింది. నేను ఆ వ్యాసాన్ని ఆధారంగా చూపిస్తున్నాను. వారు నన్ను మాట్లాడనివ్వడం లేదు. వారు భయపడుతున్నారు, ఎందుకంటే అది బయటకు వస్తే, నరేంద్ర మోదీ, రాజ్‌నాథ్ సింగ్ వాస్తవ విషయాలు ప్రజలకు అర్థమవుతాయి." అని రాహుల్ గాంధీ అన్నారు.

**ఎందుకు భయపడుతున్నారు?: ప్రియాంక గాంధీ**

మరోవైపు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఆయన సోదరి, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ స్పందించారు. రాహుల్ మాట్లాడుతున్న మాటల్లో నిజం లేకపోతే, వాటికి సరైన ప్రామాణికత లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. పుస్తకంలోని ఒక్క లైన్ గురించి రాహుల్ ప్రస్తావించగానే అధికార పక్ష సభ్యులు అంత ఆగ్రహానికి గురవ్వాల్సిన అవసరం ఏముందని అన్నారు.

ప్రభుత్వం అతిగా స్పందించింది: శశిథరూర్ అటు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై లోక్‌సభలో ప్రభుత్వ పక్షం అతిగా స్పందించిందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. "రాహుల్ లేవనెత్తాలనుకున్న విషయం ప్రజలకు తెలిసిందే. ఆయన ఓ మ్యాగజైన్‌లో ప్రచురితమైన కథనం ఆధారంగా మాట్లాడారు. సంబంధిత పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని ప్రభుత్వం అభ్యంతరం చెప్పే బదులు ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సింది" అని అన్నారు.

## పదో తరగతి విద్యార్థులపై25 శాతం అకడమిక్

## భారాన్నితగ్గించిన కేరళ ప్రభుత్వం

**కేరళ :** విద్యారంగంలో ముందుండే రాష్ట్రంగా గుర్తింపు తెచ్చుకున్న కేరళ.. మరో కీలక మార్పు దిశగా అడుగులేయబోతుంది. పదో తరగతి విద్యార్థులపై అకడమిక్ భారాన్ని తగ్గించేందుకు 25 శాతం సిలబస్ తగ్గించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని కేరళలోని కొల్లాంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి వి.శివకుట్టి ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ నిర్ణయం అమలవుతుందని ఆయన వెల్లడించారు.విద్యార్థులపై ప్రస్తుతం సిలబస్ ఎక్కువగా ఉండటంతో ఒత్తిడి పెరుగుతోంది. దీంతో సిలబస్ తగ్గించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు అక్కడి ప్రభుత్వాన్ని చాలాకాలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో నిపుణుల సూచన మేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి సిలబస్‌ను 25 శాతం తగ్గించనున్నారు. ఇందుకు సంబంధిత కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిలబస్‌లో 25 శాతం తగ్గుతుందని, అయితే, కంటెంట్ మాత్రం మారకుండా చూసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించాలని, ఒత్తిడి తగ్గించాలనే లక్ష్యంతోనే, విశాల దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, స్టూడెంట్ ఫ్రెండ్లీ ఎడ్యుకేషన్ అందిస్తామన్నారు.మరోవైపు సిలబస్ తగ్గించడం ద్వారా విద్యావ్యవస్థ బలహీనమవుతుందంటూ, ప్రమాణాలు దెబ్బతింటాయంటూ కొందరు నిపుణులు, పేరెంట్స్ చేస్తున్న వాదనను మంత్రి తప్పుబట్టారు. అలాంటి వాదనలో నిజం లేదని, ఏ సిలబస్ తొలగించినా జాగ్రత్తగా, బాధ్యతగా చేస్తామన్నారు. సిలబస్‌లోని కీలక, మూల అంశాల్ని తొలగించబోమన్నారు. అయితే, ప్రతి స్తాయిలో ఏ అంశం మరోసారి రాకుండా చేయడం ద్వారా సిలబస్ తొలగిస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల పిల్లలపై

# రచ్చ పోరు



-మొదటిపేజీ తరువాయి

పడుతున్న వారిని మచ్చిక చేసుకునేందుకు ప్రత్యర్థి పార్టీ ఎత్తులు వేస్తోంది. ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు మొత్తం 29,694 నామినేషన్లు దాఖలయ్యాయి. వాటిలో కాంగ్రెస్ నుంచే 10,024 అంటే దాదాపు మూడో వంతు ఉన్నాయి. మొత్తం 2996 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా సగటున కాంగ్రెస్ నుంచి ఒక్కో వార్డుకు మూడుకు పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ తరఫున 7556 మంది, బీజేపీ నుంచి 5457 మంది నామినేషన్లు వేశారు. ఈ నేపథ్యంలో బరిలో రెబెల్ అభ్యర్థులు లేకుండా చూసేందుకు అన్ని పార్టీల నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సహజంగానే అధికార పార్టీ అయిన కాంగ్రెస్ నుంచి పోటీ అభ్యర్థులు అధికంగా ఉన్నారు.

**268 మంది ఉపసంహరించాలి**

అత్యధికంగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో 60 డివిజన్లకు 328 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పోటీకి దిగారు. వీరిలో 268 మందిని ఉపసంహరించుకునేలా చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు ప్రాతినిధ్యం వహించి ఉండటం, మహబూబ్‌నగర్ పట్టణంతో ఆయనకు మంచి అనుబంధం ఉండటంతో స్థానిక నాయకులు తమ ఉనికి చాటుకునేందుకే పోటీకి దిగారని తెలుస్తోంది.

**సవాల్‌గా మారిన ఉపసంహరణలు**

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సొంత జిల్లా అయిన నిజామాబాద్ కార్పొరేషన్‌లోని 60 డివిజన్లకు కాంగ్రెస్ నుంచి 319 మంది రంగంలోకి దిగారు. ఇక్కడ కూడా ఉపసంహరణలు సవాలుగా మారే పరిస్థితి ఉంది. ఇక్కడ ఛైర్మన్ ఎన్నికలో మజ్లిస్‌దే కీలకపాత్ర. ఉదాహరణకు గత ఎన్నికల్లో బీజేపీ 28 స్థానాలు గెలిచినా ఛైర్మన్ పదవి దక్కించుకోలేకపోయింది. కేవలం 13 స్థానాలు మాత్రమే పొందిన బీఆర్ఎస్, 15 స్థానాలు వచ్చిన మజ్లిస్‌తో కలిసి కార్పొరేషన్‌ను చేజిక్కించుకుంది.

**మజ్లిస్ అండతో**

ఇప్పుడు మజ్లిస్ పార్టీ కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉండటంతో నిజామాబాద్ కార్పొరేషన్ దక్కించుకోవచ్చన్న ఆశావహ పరిస్థితులే ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేయడానికి కారణంగా భావిస్తున్నారు. బీజేపీ నుంచి కూడా ఇక్కడ 252 మంది నామినేషన్లు దాఖలు చేశారు. గత ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకుంది.

గెలుపు కోసం తీవ్ర శ్రమ : 66 డివిజన్లు ఉన్న కరీంనగర్ కార్పొరేషన్లో కాంగ్రెస్ తరఫున 308 మంది నామినేషన్లు వేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నుంచి తీవ్రంగా పోటీ ఉన్నా కార్పొరేషన్‌ను దక్కించుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ, అభ్యర్థుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. బీఆర్ఎస్ నుంచి కూడా అత్యధికంగా 257 మంది నామినేషన్లు వేశారు.

**ఒకే కుటుంబం నుంచి ముగ్గురు**

మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఇంకో రకమైన పరిస్థితి నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుటుంబం నుంచి ఆయన ఇద్దరు కుమారులు, భార్య నామినేషన్లు దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తన ప్రమేయం లేకుండానే కొందరు నాయకులు అభ్యర్థులను ప్రకటిస్తున్నారన్న ఆగ్రహంతోనే లక్ష్మారెడ్డి ముగ్గురితో నామినేషన్లు వేయించారని తెలుస్తోంది. ఎమ్మెల్యేను బుజ్జగించేందుకు పార్టీ రాష్ట్ర నాయకులు ప్రయత్నిస్తున్నారు.

**నామినేషన్ వేయని అభ్యర్థులు**

నల్గొండ కార్పొరేషన్లో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ఇక్కడి 48 డివిజన్లకు గాను బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు 26 డివిజన్లకు తమ అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో 4వ డివిజన్‌కు కత్తుల నాగేశ్వరి, 20వ డివిజన్‌కు నాంపల్లి అయ్యప్పల పేర్లు ప్రకటించారు. కానీ వీరిద్దరూ నామినేషన్లే వేయలేదు. గడువు కూడా ముగిసింది.

# కేసీఆర్‌ను సిట్ విచారణ కోసం పిలిస్తే తప్పేంటి?

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. సిట్ విచారణలో ఏం జరిగిందో మాజీ సీఎం కేసీఆర్ చెబుతారని భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

**మా ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయి**

సిట్ విచారణను తప్పుపడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం సరికాదని, చట్టాలను అందరూ గౌరవించాలని కవిత అన్నారు. చట్టానికి సహకరించాలని పేర్కొన్నారు. గుంట నక్కలతో కలిసి కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతోందన్న కవిత తన భర్త ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయని చెప్పారు. సిట్ అధికారులు విచారణకు పిలిస్తే వెళ్లి సహకరిస్తానని స్పష్టం చేశారు.

**ఇక్కడి ప్రజలను నిర్మల విస్మరించారు**

కేంద్రంలోని బీజేపీ తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఐఐఎం, నవోదయాలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఇంకా ఇవ్వట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మెట్రో రైల్ ఫేజ్-2 గురించి బడ్జెట్‌లో ప్రస్తావనే లేదన్న ఆమె తెలుగింటి ఆడబిడ్డ నిర్మల తెలంగాణ ప్రజలను విస్మరించారని మండిపడ్డారు. ఏపీ పునర్విభజన చట్టంలోని అంశాలు 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. కొత్త ఎయిర్‌పోర్టులు, ఆర్ఆర్ఆర్‌ను పెండింగ్‌లోనే పెట్టారని ఆక్షేపించారు. రాష్ట్రప్రభుత్వం 47 అంశాల గురించి అడిగితే ఏమీ



ఇవ్వలేదని, ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి రాష్ట్రానికి ఏమీ తేలేకపోవడం బాధాకరమన్నారు. దేశంలో విద్య, వైద్యానికి 1, 2 శాతమే నిధులు కేటాయించటం దారుణమని కవిత ఆక్షేపించారు.

"చట్టానికి ఎవరూ అతీతులు కాదనడానికి మాత్రం మనం ఆలోచన చేసుకోవాలి. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ గారిని పిలిచిన తర్వాత కూడా కేటీఆర్ మాట్లాడుతూ విచారణ పిలవడమే నేరం, ఘోరం అన్నట్లుగా చెబుతున్నారు. ప్రజాజీవితంలో ఉన్నప్పుడు అన్ని పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అసలు విచారణకే పిలవకూడదన్నట్లుగా మాట్లాడుతున్నారు. అసలు ఈ పరిస్థితి ఇప్పుడు ఎందుకొచ్చింది. ఇన్నీ రోజులు కేసీఆర్‌ను పిలవలేదు కదా విచారణకు. విచారణకు పిలిస్తే వెళ్లక తప్పదు. ఇప్పుడు నన్ను పిలిస్తే కూడా వెళ్తా. చట్టానికి అందరం కూడా సహకరించాలి. అందరం పోతం. వారి ఆలోచనా విధానంలో మార్పు రానంత కాలం బీఆర్ఎస్ పార్టీని మాత్రం ఎవరూ కూడా బాగు చేయలేరు"-కల్వకుంట్ల కవిత, జాగృతి అధ్యక్షురాలు

**మున్సిపల్‌లో పోటీ చేస్తున్నాం**

తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని కవిత ప్రజలను కోరారు. పుర ఎన్నికల్లో జాగృతి నేతలు ఏఐఎఫ్‌బీ గుర్తుతో పోటీ చేస్తున్నారని తెలిపారు. మోదీ బడే భాయ్ అంటూ సీఎం దిల్లీకి 30 సార్లు తిరిగినా రూ.30 కోట్లు కూడా సాధించలేదని విమర్శించారు. గత రెండేళ్లలో అగ్నిప్రమాదాల్లో 22 మంది చనిపోయినా వాటి నివారణకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కవిత మాట్లాడితే పట్టించుకోం!**

మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో విలేకరులతో చిట్‌చాట్ నిర్వహించారు. పురపాలక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయనే ప్రచారం స్థానికంగానే జరుగుతుందని అన్నారు. చాలా మంది తమ గురించి రకరకాలుగా మాట్లాడుతుంటారని, అన్నింటిపైనా స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బీ ఫామ్ కోసం బలప్రదర్శనలు

**అదిలాబాద్ :** మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు బెల్లంపల్లి, చెన్నూర్, క్యాతనపల్లి, లక్షెట్టిపేట మున్సిపాలిటీల్లో ఎన్నికల వేడి రాజుకుంటుంది. స్క్రూటినీ అనం తరం అభ్యర్థులందరు వార్డుల వారిగా ఎంత మంది బరిలో ఉన్నారు, ఆయా పార్టీల నుం చి ఎంత మంది నామినేషన్లు వేశారు, ఇందు లో పార్టీ బీ ఫారంలు సమర్పించిన వారెందరు, ఇంకా ఎంత మందికి బీ ఫారంలు కావాలి, వారంతా ఇండిపెండెంట్లుగా బరిలో నిలబడితే వార్డులో ఏ కాలనీలోని ఎన్ని ఓట్లు చీల్చుతారు, వారిని తమవైపు తిప్పుకుంటే ఎన్ని ఓట్లు ప్లస్ అవుతాయని అభ్యర్థు లు అంచనాలు వేయడంతో పాటు సొంత పార్టీలో రెబల్ లను విత్ డ్రా చేయించేందుకు వారి దగ్గరి బంధువులతో, స్నేహితుల తో మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటి వరకు పెట్టిన ఖర్చుతో పాటు అదనంగా ఫలానా వరకు ఇస్తామని రాయబారాలు నడిపిస్తున్నారు. జిల్లాలో 149 డివిజన్, వార్డులకు 1599 నామినేషన్లు రాగా స్క్రూటినీ అనంతరం 1061 మంది అభ్యర్థులకు చెందిన 1177 నామినేషన్లు ఆమోదం పొందాయి. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లకు 362 మంది అభ్యర్థుల 386 నామినేషన్లు ఆమోదం పొందగా ఇందులో కాంగ్రెస్ నుంచి 77 నామినేషన్ లు, బీఆర్ఎస్ నుం చి 98, బీజేపీ నుంచి 108, ఆప్ నుంచి 10, బీఎస్పీ నుంచి తొమ్మిది, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి రెండు, ఇతర పార్టీల నుంచి 44, ఇండిపెండెంట్ల 36 నామినేషన్లు ఆమోదం పొందాయి. అలాగే బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులకు 252 మంది అభ్యర్థుల 279 నామినేషన్లు ఆమోదం పొందాయి. ఇం దులో కాంగ్రెస్ నుంచి 123 నామినేషన్ లు, బీఆర్ఎస్ నుంచి 81, బీజేపీ నుంచి 27, బీఎస్పీ నుంచి 10, ఏఐఎంఎం నుంచి రెం డు, ఇతర పార్టీల నుంచి 15, ఇండిపెండెంట్ల నుంచి 21 నామినేషన్లకు ఆమోదం లభించాయి, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు 154 మంది అభ్యర్థుల 171 నామినేషన్లు ఆమో దం పొందగా కాంగ్రెస్ నుంచి 56, బీఆర్ఎస్ నుంచి 36, బీజేపీ నుంచి 24, ఆప్ నుంచి ఇద్దరు, బీఎస్పీ, సీపీఎంల నుంచి ఒక్కొక్కటి, ఇతర పార్టీల నుంచి 14, ఇండిపెండెంట్లు 37 నామినేషన్లు ఆమో దం పొందాయి.



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డుల కు 193 మంది అభ్యర్థుల 241 నామినేషన్లకు ఆమో దం లభిం చగా కాంగ్రెస్ నుంచి 88, బీఆర్ఎస్ నుంచి 53, బీజేపీ నుంచి 33, బీఎస్పీ నుంచి ముగ్గు రు, సీపీఎం నుంచి రెండు, ఇతర పార్టీల నుంచి 29, ఇండిపెండెంట్లు 33 నామినేషన్లు పొం దాయి. అలాగే లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు 100 మంది అభ్యర్థుల నుంచి 100 నామినేషన్లు ఆమో దం పొందగా కాంగ్రెస్ నుంచి 25, బీఆర్ఎస్ నుంచి 32, బీజేపీ నుంచి 25, బీఎస్పీ నుంచి మూడు, సీపీఎం నుంచి మూడు, ఇతర పార్టీల నుంచి నాలుగు, ఇండిపెండెంట్ల 8 నామినేషన్లకు ఆమోదం లభించాయి. జిల్లాలో ఇప్పటి వరకు మంచిర్యాల ఎంమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు మా త్రమే విలేకరుల సమావేశం పెట్టి మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు లక్షెట్టిపేట మున్సిపాలిటీల కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఈ రెండింటిలో ప్రకటించిన అభ్యర్థులు మినహా మిగితా అందరు ఇండిపెండెంటుల కిందకే రానున్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీతో పాటు చెన్నూర్, క్యాతనపల్లి మున్సిపాలిటీల అభ్యర్థులను ఆయా నియోజక వర్గ ఎంఎల్‌ఏలు ఇంత వరకు ప్రకటించలేదు. మరో వైపు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సైతం అభ్యర్థుల పేర్లు ప్రకటించాల్సి ఉంది. పార్టీలన్నింటికి బీ ఫారాలు సమర్పించేందుకు ఈ నెల మూడవ తేదీ వరకు సమ యం ఉండటంతో ఆయా పార్టీలు బీ ఫారా లు అందజేసిన అనంతరం పార్టీ గుర్తులపై పోటీలో ఎంత మంది ఉంటారో, స్వతంత్ర అభ్యర్థులుగా ఎంత మంది బరిలో ఉంటా రో తేలనుంది. పార్టీ అదిష్టానం నుంచి ఖచ్చితమైన హామీ తీసుకున్నవారు ప్రచారం చేసుకుంటుండగా ఇప్పటికీ నామినేషన్లు వేసిన చాలా మంది అభ్యర్థులు ఎంఎల్‌ఏల, పార్టీ పెద్దల చుట్టూ తిరుగుతున్నారు. డివిజన్, వార్డుల్లో పోటీలో ఉంటున్న అభ్యర్థులను విత్ డ్రా చేయించేందుకు కార్పొరేటర్, కౌన్సిలర్ పదవి ఆశిస్తున్న వారు శరవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. డివిజన్, వార్డు ఆధారంగా రేట్లు మాట్లాడుకుంటున్నారు. పార్టీలో సంవత్సరాల తరబడి పని చేసినా గుర్తింపునకు నోచుకొని, పార్టీ రెబల్ అభ్యర్థులను కలిసి విత్ డ్రా చేసుకొని మద్దతు ఇవ్వాలని, ఇప్ప టి వరకు పెట్టిన ఖర్చులతో పాటు గుడ్ విల్ గా ఇన్ని లక్షలు ఇస్తామని, సహకరించాలని వేడుకుంటున్నారు. వీరిలో ఎవరు విత్ డ్రా అవుతారో వేచి చూడాల్సిందే.

## హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేది

-మొదటిపేజీ తరువాయి

నింపిన వారే గొప్ప నాయకులు అవుతారని చెప్పారు. రావి నారాయణరెడ్డికి సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. వందల ఎకరాల ఫాంహౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకే వచ్చాయని, బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారని దుయ్యబట్టారు. మీరు జాతిపిత ఎలా అవుతారు? ఉద్యమకారులు ఎలా అవుతారు? అని నిలదీశారు. ప్రజలు తిరస్కరించినపుడు నాయకులు అర్థం చేసుకోవాలని, బీఆర్ఎస్ నేతలు ప్రజల తిరస్కారానికి గురయ్యారని హితవు పలికారు. ప్రజలే తప్పు చేశారని చెబితే ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు గుర్తించి ప్రజాక్షేత్రం నుంచి తప్పుకుంటే గౌరవం నిలబడుతుందని, నేరాలు చేస్తాం. ప్రశ్నించవద్దని మీరెలా అంటారని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం చేసి వేల కోట్లు, వందల ఎకరాలు సంపాదించారని ఆరోపించారు. అక్రమమార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్య బద్ధంగా విచారణ తప్పదని స్పష్టం చేశారు. నేరాలను విచారించవద్దని ఎక్కడా లేదని, గతంలో శిబూసోరెన్ విచారణ ఎదుర్కోలేదా? లాలూ, జయలలిత, యడియూరప్ప విచారణ ఎదుర్కోలేదా? ప్రశ్నించారు.

**ఇది ఉద్యమకారుడి లక్షణం కాదు**

ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారని, ఉద్యమకారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అంటున్నారని, ఆనాడు గాంధీజీ పదవులు త్యాగం చేసి దుర్మార్గుల తూటాలకు ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. ఇప్పుడు జాతిపిత అని చెప్పుకుంటున్న వాళ్లు ఏం చేశారని, తెలంగాణ ఉద్యమం నడిపించిన ప్రొ.కోదండరామ్ ఉద్యమకారుడు కాదా? ప్రశ్నించారు. "తలుపులు బద్ధలు కొట్టి కోదండరామ్‌ను అరెస్టు చేసింది మీ పాలనలో కాదా?, అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. పోలీసులు తలుపులు బద్ధలు కొట్టి కేసీఆర్‌ను తీసుకురాలేదు కదా అని అడిగారు. నోటీసులు ఇచ్చి కేసీఆర్‌ను విచారణకు పిలిచారని, రావి నారాయణరెడ్డి లాంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారని, పదవులు, వేల కోట్లు సంపాదించిన మీరు ఉద్యమకారులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినప్పుడు అర్థం చేసుకోవాలని హితవు పలికారు. హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేదని అన్నారు. ఇదెక్కడి ఉద్యమకారుడి లక్షణం, ఇదెక్కడి జాతిపిత లక్షణమని నిలదీశారు. అక్రమమార్గం ఎంచుకున్న వారు ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని వెల్లడించారు. "ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారు. ఉద్యమకారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అంటున్నారు. తెలంగాణ ఉద్యమం నడిపించిన ప్రొ.కోదండరామ్ ఉద్యమకారుడు కాదా?తలుపులు బద్ధలు కొట్టి కోదండరామ్‌ను అరెస్టు చేసింది మీ పాలనలో కాదా? అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా? పోలీసులు తలుపులు బద్ధలు కొట్టి కేసీఆర్‌ను తీసుకురాలేదు కదా? నోటీసులు ఇచ్చి కేసీఆర్‌ను విచారణకు పిలిచారు."

**అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తాను**

రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తానని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నో అవార్డులు వచ్చినప్పటికీ ఇది ఎంతో గొప్పదిగా ప్రత్యేక మైనదని తెలిపారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి కలిగిన వ్యక్తి అని, ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావులని కొనియాడారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ నేతలు చాడ వెంకటరెడ్డి, నారాయణ , పల్లా వెంకట రెడ్డి , అజీజ్ బాషా, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, తెలుగు యూనివర్సిటీ మాజీ వీసీ ఎస్వీ సత్యనారాయణ, అమర వీరుల స్మారక ట్రస్టు కార్యదర్శి కంది మల్ల ప్రతాప్ రెడ్డి, సంగీత దర్శకుడు వందే మాతరం శ్రీనివాస్ హాజరయ్యారు.

## సంక్షేమం + అభివృద్ధి = నేటి బడ్జెట్'

**హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్‌పై బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశంసలు కురిపించారు. ఇది దేశాన్ని అద్భుతంగా ముందుకు నడిపించే బడ్జెట్ అంటూ కొనియాడారు. ఆర్థిక క్రమశిక్షణతో దేశాన్ని ఈ బడ్జెట్ ముందుకు నడిపిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. 'ఉపాధి అవకాశాలను, మౌలిక వసతులకు పెద్దపీట వేసిన బడ్జెట్. రక్షణ, రైల్వే, ఫార్మా, అగ్రికల్చర్, మహిళా సంక్షేమానికి పెద్దపీట.'గ్లోబల్ బయోఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్ హబ్'గా భారతదేశం ఎదగడంలో హైదరాబాద్ కీలకపాత్ర. వికసిత్ భారత్ రూరల్ అజీవికా మిషన్ - గ్రామీణ్ కి నిధుల పెంపు. ఉచితం కంటే ఉపాధి అవకాశాలు కల్పించడమే బడ్జెట్ లక్ష్యం. గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే బడ్జెట్. నవ భారత యువత భవిష్యత్‌కు పెట్టుబడి ఈ బడ్జెట్. సంక్షేమం + అభివృద్ధి = నేటి బడ్జెట్' అని స్పష్టం చేశారు బండి సంజయ్.

## తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-1 గనులు కేటాయించాం


తాడిచెర్ల-1 బొగ్గు గనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు దీనిని కేటాయించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వెల్లడించారు. 2019 మార్చిలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ఆమోదం అనంతరం, 2020 జూన్ నుంచి బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ మారినట్లు తెలిపారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి కేంద్రమంత్రి స్పందించారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కేంద్ర బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, ఇది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిందని అన్నారు. ఖ2020 జూన్ నుంచి బొగ్గు వేలం ప్రక్రియలో ప్రభుత్వరంగ సంస్థలకు బొగ్గు బ్లాక్‌లు కేటాయించలేదని తమిళనాడుకు చెందిన ఎంపీ డాక్టర్ తంబిదురై అన్నారు. వేలం ప్రక్రియలో రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రైవేటు రంగ కొనుగోలుదారులకు కట్టపెడుతున్నారని ఆరోపించారు. దీంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, తెలంగాణ విద్యుత్ సంస్థకు తాడిచెర్ల-1 బొగ్గు గనులను కేటాయించినట్లు తెలిపారు.

## రిజిస్ట్రేషన్లతో భారీగా ఆదాయం

**హైదరాబాద్ :** తెలంగాణలో భూముల ధరలు భారీగా పెరిగాయి. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జనవరి 15 నాటికి రూ.11,957.30 కోట్ల రాబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఒక్క డిసెంబర్ నెలలోనే రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.1,391.30 కోట్ల ఆదాయం వచ్చి చేరినట్లు అధికారులు వెల్లడించారు.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం మరోసారి పుంజుకుంటోంది. హైదరాబాద్ పట్టణంతో పాటు శివారు ప్రాంతాలు, జిల్లాల్లోనూ ఇళ్ల స్థలాలు, ఫ్లాట్ల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క డిసెంబరు నెలలోనే రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి రూ.1,391.30 కోట్ల ఆదాయం వచ్చింది. ఇప్పటివరకు నమోదైన రాబడిలో మే నెలలో వచ్చిన రూ.1,390 కోట్లు అధికం. తాజాగా డిసెంబరులో ఆ రికార్డును అధిగమించింది. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వార్షిక రికార్డులను కూడా అధిగమించి అత్యధిక రాబడిని నమోదు చేసింది.ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి 15 నాటికే రూ.11,957.30 కోట్ల రాబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. గతంలో అత్యధిక రాబడి 2022-23లో రూ.11,806.34 కోట్లు కాగా.. ఆ రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి 15 నాటికి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ పరిధిలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 13.42 లక్షల దస్తావేజులు రిజిస్ట్రేషన్ అయినట్లు అధికారులు తెలిపారు. 2022-23లో 16.12 లక్షల దస్తావేజుల రిజిస్ట్రేషన్లు జరిగినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం వచ్చినంత రాబడి అప్పుడు రాలేదు.దానికి కారణం భూముల ధరలు తక్కువగా ఉండటం. ప్రస్తుతం భూముల ధరలు భారీగా పెరగడంతోపాటు హైదరాబాద్ శివారు, చుట్టు పక్కల జిల్లాల్లో ఖరీదైన భూముల రిజిస్ట్రేషన్లు అధికమవడమే ఆదాయం పెరగటానికి కారణమని రిజిస్ట్రేషన్ల వర్గాలు చెబుతున్నాయి. నివాస గృహాలు, విల్లాలు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లతోపాటు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఇటీవల జరిగిన ఖరీదైన డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల కారణంగా రాబడి గతం కంటే పెరిగి ఉండొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లోనూ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకునే అవకాశం ఉందని

ధర్మఘంట

# పాలతో వీటిని కలుపుకొని తాగితే దిమ్మతిరిగే ప్రయోజనాలు



పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12, పొటాషియం, భాస్వరం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మనకు శక్తిని అందించేందుకు దోహదపడుతాయి. అయితే పాలలో కొన్ని పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల మీరు రెట్టింపు శక్తిని పొందవచ్చు. జిమ్‌కు వెళ్లే వాళ్లు శక్తినికి పెంచుకోవాలనుకునే వారికి ఇది ఉత్తమం ఉండొచ్చు. కాబట్టి పాలలో కలపుకొని తీసుకోవాల్సి ఆహారాలు ఏవో తెలుసుకుందాం పదండి. పాలు మన రోజువారీ ఆహారంలో కీలక పాత్రను పోషిస్తాయి. టీ, కాఫీ లేదా ఇతర పదార్థాల రూపంలో రోజూ ఏదో విధంగా మనం వీటిని తీసుకుంటూనే ఉంటాం. ఇందులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, బి12, పొటాషియం, భాస్వరం వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల, ప్రతిరోజూ పాలు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించడమే కాకుండా, ఎముకలు, కండరాలు బలపడతాయి. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలు తాగడం వల్ల హాయిగా నిద్ర పట్టవచ్చు. కానీ సాదా పాలు తాగే బదులు, దానికి కొన్ని సహజ పదార్థాలు జోడించడం వల్ల పాల పోషక విలువలు రెట్టింపు అవుతాయి. పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది, ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. పాలలోని కొవ్వు పదార్థం శరీరం ఈ కర్కుమిన్‌ను సులభంగా గ్రహించడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు పాలలో ఒక చెంచా పసుపు వేసి మరిగించి తాగడం ద్వారా శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే వివిధ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడానికి ఇది ఒక అద్భుతమైన నివారణ. పాలలో చిటికెడు దాల్చిన చెక్క పొడిని కలుపుకోవడం వల్ల పాల రుచి పెరగడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది. దాల్చిన చెక్క శరీరంలో మంటను తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్క శరీర జీవక్రియను వేగవంతం చేస్తుంది, తద్వారా పాలలోని కేలరీలు కొవ్వుగా నిల్వ కాకుండా శక్తిగా మారుతాయి.

సాధారణంగా చాలా మంది రుచి కోసం పాలలో చక్కెర కలిపుకొని తాగుతారు. కానీ చక్కెర ఆరోగ్యానికి హానికరం, కాబట్టి దానికి బదులుగా తేనె వాడటం మంచిది. స్వచ్ఛమైన తేనెలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. తేనెను పాలతో కలిపి తాగడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది.శరీరానికి అంతర్గత బలాన్ని ఇస్తుంది. ఇది సహజమైన తీపి పదార్థం, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా పాల రుచిని పెంచుతుంది. చియా గింజలు చూడ్డానికి చిన్నగా ఉన్నప్పటికీ వాటి ప్రయోజనాలు మాత్రం అపారమైనవి. వాటిలో ఫైబర్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. పాలతో కలిపి వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వాటిలో ఉండే ఫైబర్ కంటెంట్ కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది, ఇది ఎక్కువ తినకుండా నిరోధిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి చియా గింజలను పాలతో కలిపి తీసుకోవడం ఒక అద్భుతమైన ఎంపిక. పాలలో ఒక చెంచా బాదం వెన్న కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి మంచి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు లభిస్తాయి. ఇది పాలను చిక్కగా చేస్తుంది, ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. బాదం వెన్నలోని పోషకాలు పాలలోని చక్కెర శాతం నెమ్మదిగా రక్తంలోకి విడుదలయ్యేలా చూస్తాయి. ఇది తరచుగా అలసటను నివారిస్తుం.అలాగే రోజంతా మీరు ఉత్సాహంగా ఉండటానికి సహాయపడుతుంది.

# తులసి.. ప్రకృతి ప్రసాదించిన అద్భుతవరం



తులసి మొక్క.. దాని ఆకులు, కాండం, వేరు భాగాలతో సహా ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంది. ఇది కేవలం ఒక మొక్క మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి ఒక వరం. తులసి ఒక అడాప్టోజెన్ వలె పనిచేస్తుంది. ఇది శరీరాన్ని ఒత్తిడికి అనుగుణంగా మార్చుకోవడానికి.. మానసిక సమతుల్యతను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. తులసి మొక్కలో పోషకాలతోపాటు అపారమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. హిందూ సంస్కృతిలో పవిత్రమైనదిగా పూజిస్తారు. తులసి ఆకులు, కాండం, వేరుతో సహా అన్ని భాగాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తులసిని అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు.. ఇది మీ శరీరం ఒత్తిడికి అనుగుణంగా, మానసిక సమతుల్యతను ప్రోత్సహించే ఒక సహజ పదార్థం. శరీరం సాధారణ స్థితికి తీసుకు రావడానికి సహాయపడే ప్రత్యేకమైన మూలికల మొక్కగా అభివర్ణిస్తారు.. ఆధునిక జీవనశైలిలో పెరిగిన ఒత్తిడిని తగ్గించడంలో ఇది చాలా సహాయపడుతుంది. అందుకే.. దీనిని ఔషధ గుణాలకు నిలయంగా పేర్కొంటారు.. ఉదయాన్నే తులసి ఆకులు రెండు తిన్నా.. టి లేదా కషాయం తాగినా మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.. తులసిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి, హానికరమైన విష రసాయనాల నుండి రక్షిస్తాయి. కొన్ని పరిశోధనల ప్రకారం.. తులసి క్యాన్సర్ కణాల పెరుగుదలను తగ్గించడం ద్వారా క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. తులసి సారం గాయాలను వేగంగా నయం చేయగలదని, వాటి బలాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, శోధ నిరోధక, అనాల్జెసిక్ (నొప్పి నివారణ) లక్షణాలతో, ఇది అంటువ్యాధులకు, గాయాలకు వ్యతిరేకంగా సమర్థవంతంగా పోరాడుతుంది. నోటి పూతలు, కెలాయిడ్లు, పెరిగిన మచ్చలు, మొటిమలను కూడా నివారించడంలో తులసి తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణలో తులసి కీలక పాత్ర పోషిస్తుంది. ప్రీ-డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి, తులసి మొక్కలోని పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది బరువు పెరుగుట, అధిక ఇన్సులిన్, అధిక కొలెస్ట్రాల్, ఇన్సులిన్ నిరోధకత, రక్తపోటును తగ్గించడంలో కూడా దోహదపడుతుంది. తులసి జీవక్రియ ఒత్తిడిని లక్ష్యంగా చేసుకుంటుంది.. తద్వారా బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం ద్వారా హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తులసిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఒత్తిడి, ఆందోళన, మంటను ఎదుర్కోవడానికి సహాయపడతాయి. ఆర్థరైటిస్ లేదా ఫైబ్రోమయాల్జియా వంటి కీళ్ల నొప్పులతో బాధపడేవారికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. తులసి కడుపుకు సహజ రక్షణను అందిస్తుంది, ఆమ్లత్వాన్ని తగ్గించి, శ్లేష్మ స్రావాన్ని పెంచుతుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆస్తమా, బ్రాంకైటిస్, జలుబు, దగ్గు, ఫ్లూ, గొంతు నొప్పి వంటి శ్వాసకోశ వ్యాధుల నుండి ఉపశమనం పొందడంలో తులసి అద్భుతంగా పనిచేస్తుంది. రెగ్యులర్ తులసి వినియోగం తలనొప్పి నుండి ఉపశమనం, ఆందోళన, నిరాశ తగ్గింపు, మంచి నిద్రకు దారితీస్తుంది. అజీర్ణం, పేగు పరాన్నజీవులు, అల్సర్లు, వాంతులు, ఇతర గ్యాస్ట్రిక్ సమస్యలకు చికిత్స చేయడానికి కూడా తులసిని ఉపయోగిస్తారు. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పిని తగ్గించడంలో, వాటిని నివారించడంలో ఇది సహాయపడుతుంది. తులసి టీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. జీవక్రియ మెరుగుపడుతుంది. నోటిలో బ్యాక్టీరియాను చంపి, శుభ్రమైన దంతాలు, తాజా శ్వాసను అందిస్తుంది. మొటిమలను తగ్గించడం, వృద్ధాప్య ప్రభావాలను నిరోధించడం, దురద నుండి ఉపశమనం కలిగించడం వంటి చర్మ ప్రయోజనాలను కూడా తులసి అందిస్తుంది.తులసికి అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. తులసి పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తిని తగ్గిస్తుంది కాబట్టి, గర్భం ధరించాలని ఆశించేవారు.. అధిక మోతాదులో తీసుకోవడం మానుకోవాలి.

# యోగా చేయడానికి ముందు ఇవి తింటున్నారా?

ఆరోగ్యంగా ఉండాలని చాలామంది యోగా సాధన చేస్తుంటారు. అయితే యోగా చేసేటప్పుడు శరీరం సరైన విధంగా సహకరించాలన్నా, ఆసనాలు వేసేటప్పుడు కండరాలు ఫ్లెక్సిబుల్‌గా ఉండాలన్నా కేవలం సాధన చేస్తే సరిపోదు. మనం తీసుకునే ఆహారం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది యోగాకు ముందు ఏమీ తినకూడదని భావిస్తుంటారు. కానీ వ్యాయామానికి ముందు శరీరానికి ఇంధనం అవసరమైనట్లే, యోగా సాధనకు ముందు కూడా కొన్ని ప్రత్యేకమైన పదార్థాలు తీసుకోవడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయి. తక్షణ శక్తిని ఇస్తూనే, కడుపులో అసౌకర్యం కలగకుండా మనల్ని ఉత్సాహంగా ఉంచే ఆ నాలుగు ఆహార పదార్థాలు ఏంటో మీకు తెలుసా? యోగా సాధనకు ముందు తీసుకోవాల్సిన ఉత్తమ ఆహారాల్లో అవకాడొ మొదటి వరుసలో ఉంటుంది. ఇందులో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరంలోని కండరాలు, కణాల పనితీరును క్రమబద్ధీకరిస్తాయి. అవకాడొ శరీరానికి తేలికగా జీర్ణమవడమే కాకుండా, ఎక్కువసేపు ఆకలి వేయకుండా అదుపులో ఉంచుతుంది. ఇందులోని ఆరోగ్యవంతమైన కొవ్వులు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. యోగా చేసేటప్పుడు శరీరం దృఢంగా ఉండటానికి ఈ పండు ఎంతో తోడ్పడుతుంది. ఎలాంటి వర్కవుట్‌కు ముందైనా తినదగిన పండుగా అరటిపండుకు మంచి పేరుంది. ఇందులో ఉండే పొటాషియం నిల్వలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. చాలామందికి యోగా చేసేటప్పుడు కండరాల నొప్పులు లేదా కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. అరటిపండు వీటిని సమర్థవంతంగా అరికడుతుంది. యోగాకు ముందు ఒక అరటిపండును నేరుగా తినవచ్చు లేదా స్మూదీ రూపంలో తీసుకోవచ్చు. ఇది శరీరానికి కావాల్సిన గ్లూకోజ్ స్థాయిలను క్రమబద్ధీకరించి, అలసట లేకుండా చేస్తుంది. యాపిల్ పండ్లు క్షార గుణం కలిగి ఉంటాయి. ఇవి కడుపులో ఆమ్లత్వం ఏర్పడకుండా కాపాడతాయి. సహజసిద్ధమైన చక్కెరలు, పీచు పదార్థం వీటిలో ఎక్కువగా ఉండటం వల్ల యోగా చేసేటప్పుడు శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. యాపిల్‌లో విటమిన్ సి, నీటి శాతం కూడా ఎక్కువే. ఇది యోగ సాధన సమయంలో దాహార్తిని అరికట్టడమే కాకుండా, శరీరానికి మంచి చురుకుదనాన్ని అందిస్తుంది. కఠినమైన ఆసనాలు వేసేటప్పుడు శరీరం త్వరగా అలసిపోకుండా ఉండటానికి యాపిల్ ఒక బెస్ట్ ఆప్షన్. యోగా ప్రారంభించడానికి ముందు కేవలం నాలుగు బాదం పప్పులు తింటే శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది. అయితే నీళ్లలో నానబెట్టిన బాదం పప్పులు మాత్రమే తీసుకోవాలి. ఉప్పు జోడించిన లేదా వేయించిన బాదం పప్పులను తినకూడదు. ఆర్గానిక్ బాదం పప్పుల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడును చురుగ్గా ఉంచడమే కాకుండా, శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి. బాదం పప్పులు తీసుకోవడం వల్ల ఏకాగ్రత పెరిగి యోగా సాధన మరింత ప్రశాంతంగా సాగుతుంది. యోగ సాధన అనేది కేవలం శారీరక కసరత్తు మాత్రమే కాదు, అది ఒక క్రమశిక్షణ. ఆ సాధనలో పూర్తి ఫలితాలు పొందాలంటే పైన పేర్కొన్న పోషకాహారాలను మీ దైనందిన జీవితంలో భాగం చేసుకోండి. అయితే యోగాకు కనీసం 30 నుంచి 45 నిమిషాల ముందే ఈ ఆహారం తీసుకోవాలని గుర్తుంచుకోండి.



## రోజులో ఒక వ్యక్తి  ఎంత నెయ్యి తీసుకోవాలి?

గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. నెయ్యి, నూనె లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణంగా భావిస్తారు. ఈ రెండూ భారతీయ ఆహారంలో అత్యంత ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారు. భారతీయ వంటశాలలలో నెయ్యి, నూనె రెండూ మూడు భోజనాలలో ఉపయోగిస్తారు. ప్రతి ఇంట్లో వంట కోసం నూనెను ఉపయోగిస్తారు. రోటీ, కూరగాయలు, పప్పులకు కూడా నెయ్యిని కలుపుతారు. కొంతకాలం పాటు వాణిజ్య నెయ్యిని హానికరమని ప్రజలు భావిస్తారు. కానీ ఇంట్లో తయారుచేసిన దేశీ నెయ్యి చాలా ఆరోగ్యకరమైనదని ప్రజలు భావిస్తారు. దానిని వారి ఆహారంలో విస్తృతంగా ఉపయోగిస్తారు. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన నెయ్యి, నూనె పరిమాణం గురించి చర్చించారు. సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకుంటారని, పుట్టినరోజు, వివాహం లేదా ఒక కార్యక్రమాల్లో వీటి వాడకం ఎక్కువగా ఉంటుందన్నారు. గతంలో ప్రత్యేక సందర్భాలలో సంవత్సరానికి ఐదు నుండి ఆరు సార్లు మాత్రమే వేయించిన ఆహారాన్ని తినేవారు. ఇతర రోజులలో, ప్రజలు సాత్విక లేదా పచ్చి ఆహారాన్ని తినేవారు. నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు పెరిగిపోయాయని అన్నారు.దేశీ నెయ్యి, కూరగాయల నూనె మంచివని, కానీ అవి హైడ్రోజనేటెడ్ కాకపోతే మాత్రమే అని డాక్టర్ వివరించారు. ఏదైనా నూనెను హైడ్రోజనేషన్ చేయడం వల్ల ధాన్యంలా, తెల్లగా మారుతుంది. ఇది అనారోగ్యకరమైనది. డాక్టర్ ప్రవీణ్ చంద్ర ప్రకారం, మీరు రోజంతా 1 నుండి 2 టీస్పూన్ల నెయ్యిని తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక టీస్పూన్ నెయ్యి, ఒక టీస్పూన్ నూనె. కూరగాయల నూనెలు ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెలు హానికరమైనవి. ఎందుకంటే అవి అధిక మొత్తంలో సంతృప్త కొవ్వును కలిగి ఉంటాయి.



ధర్మఘంట

# అంగరంగ వైభవంగా బుగ్గారం పోచమ్మల జాతర

**రథోత్సవంతండోప తండాలుగా తరలి వచ్చిన భక్త జనం**

**వివిధ జిల్లాలతో పాటు అంతర్ రాష్ట్రాల నుండి వచ్చి మొక్కలు తీర్చుకున్న భక్తులు**



**జగిత్యాల :** జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం శ్రీ ముత్యాల పోచమ్మ – నల్ల పోచమ్మ ల జాతర – రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తండోప తండాలుగా భక్త జనం వివిధ జిల్లాల నుండి, అంతర్ రాష్ట్రాల నుండి వేలాదిగా తరలి వచ్చారు. ఆలయ కమిటి చైర్మన్ మసర్తి నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. దావతోళ్ల విన్యాసాలు, ఒగ్గు కళాకారులు, డప్పు కళాకారులు నిర్వహించిన నృత్యాలు, కళాప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటి చైర్మన్ మసర్తి నర్సయ్య తనయుడు నరేష్ దంపతులు శ్రీ ముత్యాల పోచమ్మ – నల్ల పోచమ్మ లకు ప్రత్యేకంగా వండిన బోనాలను ఊరేగింపుగా తీసుకు వెళ్ళి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించారు. దావతోళ్లు రంగు – రంగుల పిండితో వేసిన ముగ్గులు (పట్టు ), అన్నంతో ఏర్పాటు చేసిన దిష్టి కుంభం, ప్రకృతి పరమైన పూలతో నిర్వహించిన రథం యొక్క అలంకరణ భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతరకు విచ్చేసిన భక్త జనం, ప్రత్యేకంగా సుదూర ప్రాంతాల నుండి పోచమ్మ తల్లుల జాతర కోసం మాత్రమే తరలి వచ్చిన భక్త జనం అమ్మవార్లను దర్శించుకొని వారి – వారి మొక్కులు తీర్చుకున్నారు. కట్న కానుకలు సమర్పించి వారి భక్తిని చాటు కున్నారు.ధర్మపురి సి.ఐ. ఎ. రామ్ నరసింహా రెడ్డి ఆదేశాలతో బుగ్గారం ఎస్సై జి. సతీష్ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ బలగాలు, పోలీస్ సిబ్బంది తగిన చర్యలు తీసుకొని బందోబస్తు నిర్వహించారు. భక్తుల వాహనాలను ప్రత్యేక స్థలాలలో పార్కింగ్ చేయించి ట్రాఫిక్ ఇబ్బందులను నియత్రించారు. హమాలి సంఘం వారు, ఆలయాల కమిటి సభ్యులు, కార్యవర్గం ప్రత్యేక కృషి సలిపినారు. ఉచిత సేవలను అందజేసి రుచి – శుచి కరమైన వంటకాలు చేసి కూరగాయల భోజనాలతో అన్నదానం చాలా గొప్పగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ – రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య – శ్రీనివాస్ లతో పాటు పాలక వర్గం వార్డ్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కాంగ్రెస్, టిడిపి, డీఎస్పీ మండల పార్టీల అధ్యక్షులు వేముల సుభాష్, పెద్దనవేని రాగన్న, దూడ పోచ రాజయ్య, మాజీ సర్పంచ్ లు మసర్తి రాజారెడ్డి, లక్ష్మి, మూల సుమలత – శ్రీనివాస్, నాయకులు శంకర్, రాజన్న, సత్తన్న, మల్లయ్యా, మల్లేశం, పోచమల్లు తదితరులతో పాటు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. భక్తులు, మహిళలు స్వయంగా అమ్మవార్ల రథాన్ని లాగి వారి భక్తిని చాటుకున్నారు.ధర్మపురి సి.ఐ. ఎ. రామ్ నరసింహా రెడ్డి ప్రత్యేకంగా ఇట్టి జాతరకు హాజరై పర్యవేక్షించారు. పోలీస్ సిబ్బంది తో కలిసి భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నివారించారు.

# నిత్యం సాధన చేయాలి.. విజయం సాధించాలి

**టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి**

**రైటింగ్ ప్రాక్టీస్ చేయాలి**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలో 10 వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల ప్రేరణ, అవగాహన తరగతులు ప్రారంభం**



**రాజన్న సిరిసిల్ల :** పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై నిత్యం సాధన చేయాలని.. విజయం సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలోని పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్ లో సోమవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారుఅనంతరం విద్యార్థులతో ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. ఇప్పుడు వచ్చిన మార్కులు భవిష్యత్తు చదువులకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించారు. మూడు విషయాలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత ప్రశ్నాపత్రాలు కూడా సాధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ స్టడీ హవర్ తో పాటుగా సెల్ఫ్ స్టడీ రోజు 3 నుంచి 4 గంటలపాటు చేయాలని సూచించారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవా లని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల రోజున ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం




**జగిత్యాల :** ఎన్నికల రోజున ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం ఆని ఎన్నికల జనరల్ అబ్సర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులకు, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల జనరల్ అబ్సర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ తో కలిసి శిక్షణ తరగతులను పరిశీలించారు.పలు అంశాల మీద ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల జనరల్ అబ్సర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల విధులు చాలా కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం,పీవో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి,ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని తెలిపారు.ఆనంతర జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించాలనే బాధ్యత పీవో లకు ఉందని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.'పోలింగ్ డే' రోజు అనుసరించాల్సిన విధివిధానాలు, పోలింగ్ స్టేషన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు సంబంధించిన అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. పోలింగ్ ఆఫీసర్లు ఎలక్షన్ డ్యూటీ అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, ప్రతి పీవో తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు.ప్రతి పివో తమ ఏ పివోలతో సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ శిక్షణలో టివోటిలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పివోల విధులు, బాధ్యతలు ఎన్నికల్లో తీసుకోవల్సిన జాగ్రతలపై పూర్తి స్థాయిలో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు సూదన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి,నోడల్ అధికారులు రాము, రవికుమార్,కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, మున్సిపల్ కమిషనర్ లు, టివోటి లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కౌంటర్

**హైదరాబాద్ :** విద్యకు, క్రీడలకు ప్రాధాన్యమిచ్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు, యువతకు ఆదర్శం. ఏ వయసులోనైనా కొత్తది నేర్చుకోవాలి,చదువుకోవాలంటూ హార్వర్డ్ యూనివర్సిటీ వేదికగా ముఖ్యమంత్రి మెసేజ్ ఇచ్చే ప్రయత్నం చేస్తే, దానిపై కూడా హేళనగా మాట్లాడటం, కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. హార్వర్డ్ యూనివర్సిటీలో రైజింగ్ తెలంగాణ విజన్ ను చెప్పి..అక్కడి మన తెలుగు విద్యార్థులను ఆకట్టుకున్నారు. మీలా విదేశాలలో యూనివర్సిటీ ప్రోగ్రామ్ ల పేరుతో డ్రగ్స్ కల్చర్ ను ప్రమోట్ చేయలేదు. పదేళ్ల నువ్వు విదేశాల్లో తిరిగి ఒరగ బెట్టింది ఏంటో తెలంగాణ ప్రజలందరికీ తెలుసు. క్రీడలను ప్రమోట్ చేయడానికి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి, వరల్డ్ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సితో మ్యాచ్ ఆడితే...దానిని కూడా ఎద్దేవా చేసినట్లు మాట్లాడి నీ నీచపు బుద్ధి చూపించావని అన్నారు. ఇక సిట్ విచారణకు మాజీ సీఎం కేసీఆర్ ను పిలిస్తే.. తెలంగాణ అస్థిత్వాన్ని ముట్టినట్లు అని మాట్లాడిన కేటీఆర్, పదేళ్లు అధికారం ఇస్తే... తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసి, రాష్ట్రాన్ని దివాళా తీయించిన రాబందులు మీరు కాదా. ఈ రోజు తెలంగాణలోని విద్యార్థులకు, యువతకు స్ఫూర్తి నిచ్చేలా ముఖ్యమంత్రి కార్యక్రమాలు చేస్తుంటే అభినందించాల్సింది పోయి... ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. ఇకనైనా నీ బుద్ధి మార్చుకోకపోతే... ప్రజలు నీకు మరోసారి సరైన గుణపాఠం చెబుతారని అన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ స్ బి రాజ గౌడ్**

**జగిత్యాల :** ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ స్ బి రాజ గౌడ్ హెచ్చరించారు.సోమవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ,క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ -2010 యొక్క జిల్లా స్థాయి సమావేశం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఛాంబర్ లో జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజగౌడ్ మాట్లాడుతూప్రైవేట్ ఆసుపత్రులు కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని, రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్, పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలు అందించాలని ఎవరైనా వెళ్ళిపోయిన కానీ కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాఫ్ ను గాని ఆడ్ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేయించుకోవాలని, చట్టంలో పొందుపరిచిన అంశాలను అన్ని దవాఖానాలు పాటించాలని తెలిపారు.ఆనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రోగ్రాం ఆఫీసర్స్ కు డివిజన్ల వారిగా కొన్ని హాస్పిటల్స్ కేటాయించి ఎల్లప్పుడూ వారిని తనిఖీ చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ స్పెషల్ బ్రాంచ్ వెంకటరమణ,క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పర్యవేక్షకులు కుతుబుద్దీన్,హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

**రాజన్న సిరిసిల్ల :** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జె వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు

## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** గ్రీవెన్స్ డే లో వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7 గురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డికి ఎస్పీగా పదోన్నతి

**శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా పిప్పింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శేషాద్రిని రెడ్డి భుజాలపై స్టార్ చిహ్నాన్ని అలంకరించి అభినందిస్తూ, ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు.కూకట్ పల్లి ఔ కుత్బుల్లాపూర్ ట్రాఫిక్ డీసీపీగా బదిలీ అయిన సందర్భంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిచాలని సూచించారు.

## సైకత శిల్ప ప్రతిష్టారాధనకు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఆహ్వానం

**జగిత్యాల :** యుగ వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాల్సిందిగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ని నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈనెల 5 నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఎగ్జిభిషన్ గ్రౌండ్ లో నెలకొల్పే సైకత ఇసుక శిల్ప ఆరాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వేముల ఉమారాణి తెలిపారు.సోమవారం ఇందిరా భవన్ లో కార్యక్రమ ప్రధాన ఆర్గనైజర్ వేముల ఉమారాణి మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి 3డి సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాలని ఆహ్వానం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్, కళ్ళేపెల్లి దుర్గయ్య, వరప్రసాద్, వెంకట్ రెడ్డి లున్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హెచ్చార్సిలో పిర్యాదు

**హైదరాబాద్ :** బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై మానవ హక్కుల కమిషన్ లో టీంరిస్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి పిర్యాదు చేసారు. ఫహీం ఖురేషి మాట్లాడుతూ విషపు మాటలు బిఅరెస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వి. చిత్త శుద్ధి ఉంటే 24 గంటల లోపు పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలి. ముస్లిం పట్ల బిఅరెస్ వైఖరి స్పష్టం అయింది. ముస్లింల పట్ల బిఅరెస్ ఇంత విషం ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు. బిఅరెస్ కు ఓట్లు వెయ్యకుంటే ముస్లింలను టార్గెట్ చేస్తారా. సెక్యులర్ అని చెప్పుకోవడం కాదు పాడి కౌశిక్ ని సస్పెండ్ చేసి నిరూపించుకోండి. ముస్లింల పట్ల కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం 24 గంటల్లో సారి చెప్పడం కౌశిక్ రెడ్డికి అలవాటు అయింది. ఈ సారి కౌశిక్ చేసిన కామెంట్స్ వ్యక్తి మీద కాదు యావత్తూ సమాజం పై చేసినవే. మాపార్టీ లో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే అధ్యక్షుడు వెంటనే సస్పెండ్ చేసే వారు. బిఅరెస్ హాయములో ముస్లింలు అంటే చిన్న చూపని అన్నారు.

## రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ విద్యార్దుల క్రీడా పోటీలు

**హైదరాబాద్ :** ఉమ్మడి పది జిల్లాల పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థుల రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ ను రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు.ఈ స్పోర్ట్స్ మీట్ కు స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నాలజీ సెక్రటరీ ఏ పుల్లయ్య, ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్, ఇంటర్నేషనల్ ఉమెన్ వాలీబాల్ కోచ్ నజియా కరియప్ప, కళాశాల ప్రిన్సిపల్ వినయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఇంచార్జి సురేష్ నాయక్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేట్ లెవెల్ లో గెలుపొందిన విద్యార్థులను సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్లో ఆడించడం జరుగుతుంది. విద్యతోపాటు విద్యార్థులకు ఆటలపై పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారి మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి. కనీసం రోజులో ఒక గంట అయినా క్రీడలకు కేటాయించినట్లయితే ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

## కొత్వాల్ చెరువు తండాలో విషాదం

**ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి.**

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని కొత్వాల్ చచెరువు (కేసీ) తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తండా పక్కనే ఉన్న చెరువులో ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు చెరువులో మునిగి మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం, ఆదివారం సెలవు ఉండటంతో రిషి, బద్రినాథ్ అనే విద్యార్థులు మరో బాలుడితో కలిసి చెరువులో ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో రిషి, బద్రినాథ్ లోతులోకి వెళ్లి నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనను గమనించిన మూడో బాలుడు భయంతో అక్కడి నుంచి ఇంటికి పరుగెత్తి విషయం చెప్పాడు. స్థానికులు పోలీస్ లకు సమాచారం అందించటంతో మహేశ్వరం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

ధర్మఘంట

## బిజినెస్

### వెండి ధర రూ.20 వేలు పతనం..
### కిలో రూ.3 లక్షలకు చేరిక




జనవరిలో దూసుకుపోయిన వెండి, బంగారం ధరలకు బ్రేక్ పడింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో విలువైన లోహాల ర్యాలీకి ఆటంకం ఏర్పడింది. ఫిబ్రవరి 1న రూ.3.20 లక్షలు ఉన్న కిలో వెండి ధర, సోమవారం రూ.20 వేలు తగ్గి రూ.3 లక్షలకు చేరుకుంది. స్పాట్, ఫ్యూచర్స్ మార్కెట్లలో ధరలు పడిపోవడంతో రిటైల్ షాపుల్లోనూ రేట్లు తగ్గాయి. నిపుణుల అంచనాల ప్రకారం, రానున్న రోజుల్లో బంగారం, వెండి ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. ఈటీఎఫ్స్, ఫ్యూచర్స్ మార్కెట్లలోనూ భారీ పతనం నమోదైంది.స్పాట్ మార్కెట్లో గోల్డ్ ఏప్రిల్ ఫ్యూచర్స్ సోమవారం 3 శాతం పడిపోవటంతో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం రేటు రూ.లక్షా 43వేల 335గా ఉంది. అలాగా జూన్, ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ కూడా 4 శాతం వరకూ తగ్గాయి. ఇదే క్రమంలో వెండి ఫ్యూచర్స్ విషయానికి వస్తే మార్చి ఎక్స్ పెయిరీ ఉన్న వాటి రేటు 6 శాతం తగ్గి కేజీ వెండి రూ.2లక్షల 49వేల 713 పలుకుతోంది. ఇది గత గురవారంతో పోల్చితే ఏకంగా 41 శాతం తగ్గుదలను నమోదు చేసింది.

### ఇది సంపద సృష్టిని శిక్షించే బడ్జెట్



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భారత్‌పే మాజీ కోఫౌండర్ అష్నీర్ గ్రోవర్ ఘాటుగా స్పందించారు. ఇది ఒక్క టైం వేస్ట్ బడ్జెట్ అని తెలిపారు. ఇన్వెస్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఈ బడ్జెట్‌ను ఆయన సంపద సృష్టిని శిక్షించే ప్రక్రియగా సోషల్ మీడియాలో అభివర్ణించారు. గ్రోవర్ చేసిన విమర్శలు ఇప్పుడు ట్రేడర్లు, స్టార్టప్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. స్టాక్ మార్కెట్లో అదృష్టాన్ని పరీక్షించుకునే చిన్న ట్రేడర్ల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని అష్నీర్ వాపోయారు. ముఖ్యంగా డెరివేటివ్స్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ పెంచడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "ప్రభుత్వం కేవలం ప్రజలు ఎలా సంపాదిస్తున్నారనే దానిపైనే కన్నేస్తోంది తప్పా వారికి తిరిగి ఏమి ఇస్తున్నామనేది మర్చిపోయింది. ట్రేడింగ్‌ను ఒక వ్యాపారంగా చూడటం మానేసి, కేవలం పన్నులు వసూలు చేసే ఎటిఎం మెషిన్‌లా ప్రభుత్వం భావిస్తోంది" అంటూ ఆయన ఎద్దేవా చేశారు. కంపెనీలు తమ షేర్లను బైబ్యాక్ చేసినప్పుడు వచ్చే ఆదాయాన్ని డివిడెండ్‌గా పరిగణించి పన్ను వేయాలన్న నిర్ణయం అష్నీర్‌ను మరింత అసహనానికి గురిచేసింది. దీనివల్ల స్టార్టప్ ఎకోసిస్టమ్ దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు. మధ్యతరగతి ప్రజల కష్టార్జితం పన్నుల రూపంలో ప్రభుత్వ ఖజానాకు చేరుతుంటే, ప్రతిఫలంగా వారికి దక్కేది శూన్యమని గ్రోవర్ కుండబద్దలు కొట్టారు. మధ్యతరగతి వారు ఎంత రక్తం చిందించినా, ప్రభుత్వం తన సింహభాగాన్ని పక్కన పెట్టుకుంటుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో డబ్బు సంపాదించడం పెద్ద విషయం కాదని? సంపాదించిన దానిని పన్నుల నుండి కాపాడుకోవడమే అతిపెద్ద సవాలు కాబోతోందన్నారు.

# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..
# కుప్పకూలిన సెన్సెక్స్, నిఫ్టీ!



కేంద్ర బడ్జెట్ ప్రకటనల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనై, పెట్టుబడిదారులను ఆందోళనలో పడేశాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి దలాల్ స్ట్రీట్ రక్తపాతాన్ని చవిచూసింది, ఫలితంగా ప్రధాన సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ ఏకంగా 1546 పాయింట్లు పతనమై 80,722 స్థాయికి చేరుకోగా, నిఫ్టీ సైతం 495 పాయింట్లు కోల్పోయి 24,825 వద్ద స్థిరపడింది. బడ్జెట్ అనంతర పరిణామాలు మార్కెట్ సెంటిమెంట్‌ను పూర్తిగా దెబ్బతీశాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా డెరివేటివ్స్ మార్కెట్లో ట్రేడింగ్ చేసే వారిపై ప్రభుత్వం అదనపు భారం మోపడం మార్కెట్ల పతనానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఈడూ) విభాగంలో సెక్యూరిటీస్ ట్రాన్జాక్షన్ ట్యాక్స్ (ఞు) పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఇన్వెస్టర్లలో అమ్మకాల ఒత్తిడిని పెంచింది. ఈ పన్ను పెంపు వల్ల లాభాల మార్జిన్ తగ్గుతుందనే భయంతో ట్రేడర్లు పెద్ద ఎత్తునషేర్లను వదిలించుకోవడానికి మొగ్గు చూపారు. దీని ప్రభావం మార్కెట్లోని దాదాపు అన్ని రంగాలపై స్పష్టంగా కనిపించింది.సెన్సెక్స్ టాప్ 30 ఇండెక్స్‌ను పరిశీలిస్తే, దాదాపు అన్ని దిగ్గజ కంపెనీల షేర్లు నష్టాల బాట పట్టాయి. బ్యాంకింగ్, ఆటోమొబైల్, మెటల్ రంగాల షేర్లు భారీగా పతనమై సూచీలను కిందకు లాగాయి. అయితే, ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ౹ఆూ, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, మరియు టైటాన్ వంటి కొన్ని కంపెనీలు మాత్రం స్వల్ప లాభాలతో గట్టెక్కడం గమనార్హం. ఐటీ మరియు ఫార్మా రంగాలు కొంతవరకు మద్దతు ఇచ్చినప్పటికీ, మిగిలిన బ్లూచిప్ షేర్ల అమ్మకాల ధాటికి మార్కెట్ కోలుకోలేకపోయింది. ప్రస్తుతానికి మార్కెట్ అనిశ్చితి కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బడ్జెట్ లోని ఇతర ముసాయిదాలను మార్కెట్ జీర్ణించుకోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. అంతర్జాతీయ పరిణామాలు మరియు కార్పొరేట్ ఫలితాలు కూడా ముమ్ముందు మార్కెట్ గమనాన్ని నిర్దేశించనున్నాయి. ప్రస్తుత పతనం తాత్కాలికమేనా లేక మరిన్ని నష్టాలకు సంకేతమా అనేది వేచి చూడాలి.

## ఏప్రిల్ 1 నుండి నూతన ఆదాయపు పన్ను చట్టం

నూతన ఆదాయపన్ను చట్టం (2025) ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేది నుండి అమలులోకి రానుంది. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయం తెలిపారు. సరళీకరించిన ఆదాయపు పన్ను నిబంధనలు, ఫారాలు తగిన సమయంలో నోటిఫై చేస్తారని, వీటిని అర్థం చేసుకొనేందుకు పన్ను చెల్లింపు దారులకు తగినంత సమయం ఇస్తారని మంత్రి తెలిపారు. అయితే, మద్య తరగతి ప్రజానీకం ఎంతో ఆశగా ఎదురుచూసే ఆదాయ పన్ను టారీఫ్‌లో ఈ సారి ఎటువంటి మార్పులను ప్రతిపాదంచలేదు. దీంతో ప్రస్తుతం ఉన్న ఆదాయపన్ను శ్లాబులు యధావిధిగా కొనసాగనున్నాయి. ప్రమోటర్లు బైబ్యాక్ విధానాన్ని దుర్వినియోగం చేయకుండా నివారించేందుకు.. అన్ని విభాగాల మదుపరులకు మూలధన లాభాలుగా పరిగణించి షేర్ల బైబ్యాక్‌పై పన్ను విధించనున్నారు. ట్యాక్స్ ఆర్బిట్రేజ్‌ను దుర్వినియోగం చేయకుండా ఆపేందుకు అదనపు బైబ్యాకు పన్నును ప్రమోటర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇది కార్పొరేట్ ప్రమోటర్లకు 22 శాతం కార్పొరేటేతర ప్రమోటర్లకు 30 శాతంగా పేర్కొన్నారు. ఆల్కహాలిక్ లిక్కర్, స్క్రాప్, ఖనిజాలు వంటి నిర్దిష్ట వస్తువుల అమ్మకందారులకు టీసీఎస్ రేటును 2 శాతానికి పరిమితం చేశారు. ఫ్యూచర్లపై సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ)ను 0.02 నుంచి 0.05 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు. ఆప్షన్ల ప్రీమియం, ఆప్షన్ల వినియోగంపై ప్రస్తుతం వరుసగా 0.1 శాతం, 0.125 శాతంగా ఉన్న ఎస్‌టీటీను 0.15కు పెంచాలని బడ్జెట్ ప్రతిపాదించింది.




## స్పోర్ట్స్

# ప్రపంచకప్ మ్యాచ్‌లకు భారత జట్టు ప్రకటన



టీ20 ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌ల కోసం భారత-ఏ జట్టును ఇవాళ (ఫిబ్రవరి 2) ప్రకటించారు. ఈ జట్టు ఫిబ్రవరి 2న యూఎస్‌ఏతో (నవీ ముంబై), 6న నమీబియాతో (బెంగళూరు) మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌ల కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు.

ఈ జట్టులో టీమిండియా స్టార్ మిడిలార్డర్ బ్యాటర్ తిలక్ వర్మ ప్రత్యేక ఆకర్శనగా ఉన్నాడు. తిలక్ కడుపులో సమస్యతో న్యూజిలాండ్ సిరీస్‌కు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. తిలక్ రీఎంట్రీ ఎలా ఉంబోతుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వార్మప్ మ్యాచ్‌లతో తిలక్ ఫామ్‌లోకి రావాలని వారు కోరుకుంటున్నారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా ఢిల్లీ ఆటగాడు ఆయుశ్ బదోని ఎంపిక కాగా.. ప్రియాంశ్ ఆర్య, అషుతోష్ శర్మ లాంటి ఐపీఎల్ స్టార్లు చోటు దక్కించుకున్నారు. టీమిండియా ఆటగాళ్లు రవి బిష్ణోయి, రియాన్ పరాగ్ కూడా ఈ జట్టుకు ఎంపికయ్యారు. మయాంక్ యాదవ్, నమన్ ధీర్, ఎన్ జగదీశన్, ఉర్విల్ పటేల్ వంటి దేశీయ స్టార్లు ఈ జట్టులో ఉన్నారు.

**వరల్డ్‌కప్ మ్యాచ్‌ల కోసం భారత-ఏ జట్టు..**

అయుష్ బదోని (౩), తిలక్ వర్మ, నమన్ ధీర్, అశుతోష్ శర్మ, ప్రియాంశ్ ఆర్యా, ఎన్ జగదీశన్ (ఒౡ), రియాన్ పరాగ్, మనవ్ సుతార్, అశోక్ శర్మ, ఉర్విల్ పటేల్ (ఒౡ), గుర్జప్నీత్ సింగ్, విప్రాజ్ నిగమ్, రవి బిష్ణోయి, ఖలీల్ అహ్మద్, మయాంక్ యాదవ్. ఇదిలా ఉంటే, వార్మప్ మ్యాచ్‌ల్లో భాగంగా టీమిండియా కూడా ఓ మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 4న భారత జట్టు సౌతాఫ్రికాతో తలపడుతుంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రపంచకప్ రెగ్యులర్ మ్యాచ్‌లు మొదలవుతాయి. టోర్నీ ఓపెనర్‌లో పాక్, నెదర్లాండ్స్ కొలొంబో వేదికగా తలపడనున్నాయి. అదే రోజు భారత్ కూడా తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ముంబైలోని వాంఖడేలో టీమిండియా యూఎస్‌ఏతో తలపడుతుంది.

### రంజీ ట్రోఫీలో యశస్వీ..
### కెప్టెన్‌గా శార్దూల్..!




భారత స్టార్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో బరిలోకి దిగుతున్నారు. టీ20 ప్రపంచకప్ స్క్వాడ్‌కు ఎంపికవ్వని ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (ౡంష్ఘుంజఱ జీఱంఱఎశ్రీ), శార్దూల్ ఠాకూర్ (రాష్ణుతీఎబశ్రీ ఎష్ణుఎబతీ)లు ముంబై జట్టు తరఫున ఆడేందుకు సిద్ధమవుతున్నారు. లార్డ్ శార్దూల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. యశస్వీ ఇన్నింగ్స్ ఆరంభించే అవకాశముంది. కీలకమైన క్వార్టర్ ఫైనల్ కోసం సోమవారం సెలెక్టర్లు ప్రకటించిన 16 మంది స్క్వాడ్‌లో ఖాన్ బ్రదర్స్ కూడా చోటు దక్కించుకున్నారు. దేశవాళీ క్రికెట్‌లో వరల్డ్‌కప్‌తో సమానమైన రంజీ ట్రోఫీని రికార్డు స్థాయిలో 42 సార్లు టైటిల్ గెలుపొందిన ముంబై ఈసారి కూడా గట్టి పోటీనిస్తోంది. క్వార్టర్ ఫైనల్లో ఫిబ్రవరి 6న కర్నాటకతో తలపడనుంది. ఈ మ్యాచ్‌కోసమని యశస్వీ జైస్వాల్, శార్దూల్ ఠాకూర్‌లను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు.

ముంబై స్క్వాడ్ : శార్దూల్ ఠాకూర్(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, ముషీర్ ఖాన్, అఖిల్ హెర్వడ్కర్, సిద్దేశ్ లాడ్, సర్ఫరాజ్ ఖాన్, అకాశ్ ఆనంద్(వికెట్ కీపర్), హార్దిక్ తొమ్రే(వికెట్ కీపర్), సాయిరాజ్ పాటిల్, శామ్స్ ములానీ, తనుష్ కొతియాన్, తుషార్ దేశ్‌పాండే, మొహిత్ అవస్థ్, ఓంకార్ టర్మలే, దివ్యేశ్ సక్సేనా, సుయాన్ష్ షెడ్గే.

గత రెండు మ్యాచ్‌లకు దూరమైన యశస్వీ, గాయంతో ఆడలేకపోయిన శార్దూల్ రాకతో ముంబై మరింత పటిష్టంగా మారనుంది. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీలో ఆడాలనే బీసీసీఐ నిబంధనల మేరకు టీమిండియా ఆటగాళ్లు పలువురు రంజీ ట్రోఫీలో ఆడుతున్న విషయం తెలిసిందే.

### ఆస్ట్రేలియాను వేధిస్తున్న గాయాలు..
### వరల్డ్‌కప్ తొలి దశకు హేజిల్‌వుడ్ దూరం..!

టీ20 వరల్డ్‌కప్ ప్రారంభానికి ముందే మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా(ూబర్‌తీఝశ్రీఱ)కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. మెగా టోర్నీ సన్నాహక సిరీస్‌లో పాకిస్థాన్ ధాటికి వైట్‌వాష్‌కు గురైన ఆసీస్‌కు ఇప్పుడు బౌలింగ్ కష్టాలు ఎదుర్కోనుంది. ఇప్పటికే ప్యాట్ కమిన్స్ (ూఞ జబఎఎఱఅం) వెన్ను గాయంతో ఈవెంట్‌కు దూరమవ్వగా.. ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ సేవల్ని సైతం ఆ జట్టు కోల్పోనుంది. గాయం కారణంగా వరల్డ్‌కప్ తొలి దశ మ్యాచ్‌లకు ఈ స్పీడ్‌స్టర్ అందుబాటులో ఉండడం లేదు. ఐసీసీ ఈవెంట్లలో ఫేవరెట్‌గా బరిలోకి దిగే ఆస్ట్రేలియా ఈసారి మాత్రం ఆత్మవిశ్వాసంతో కనిపించడం లేదు. నిరుడు స్వదేశంలో భారత జట్టు చేతిలో పొట్టి సిరీస్ కోల్పోయిన కంగారు జట్టు.. సన్నాహక సిరీస్‌లో పాకిస్థాన్ దెబ్బకు కుదేలైంది. పైగా.. మెగా టోర్నీకి ముందే మిచెల్ మార్ష్ సేనకు గాయాలు స్వాగతం పలుకుతున్నాయి. ప్రధాన పేసరైన హేజిల్‌వుడ్ అచిల్లెస్ గాయంతో వరల్డ్‌కప్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. హేజిల్‌వుడ్ వచ్చేంత లోపు సియాన్ అబాట్‌ను ట్రావెల్ రిజర్వ్‌గా స్క్వాడ్‌లోకి తీసుకున్నారు సెలెక్టర్లు. ఈమధ్యే బిగ్‌బాష్ లీగ్‌లో తొడ కండరాల గాయంతో బాధపడిన హిట్టర్ టిమ్ డేవిడ్, లెఫ్టార్మ్ పేసర్ నాథన్ ఎల్లిస్ స్క్వాడ్‌తో కలిసినా.. వారిద్దరికీ మ్యాచ్ ప్రాక్టీస్ మాత్రం లేదు. ఈసారి ఆస్ట్రేలియా బ్యాటింగ్ భారం కెప్టెన్ మార్ష్‌తో కలిసి కుర్రాళ్లు కూపర్, హెడ్, రెన్‌షా తీసుకోనున్నారు. ఎప్పుడు ఎలా ఆడుతాడో తెలియని మ్యాక్స్‌వెల్ చెలరేగిన రోజున ఆ జట్టు గెలుపు ఖాయం.



పేస్ ఆల్‌రౌండర్లు కామెరూన్ గ్రీన్, మార్కస్ స్టోయినిస్‌ల అనుభవం ఆసీస్‌కు కొండంత బలం కానుంది. ఇక బౌలింగ్ యూనిట్‌లో ఎల్లిస్, బార్ట్‌లెట్, ఆడం జంపాలు కీలకం కానున్నారు. ఫిబ్రవరి 11వ తేదీన ఐర్లాండ్‌లో తలపడనుంది. ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : మిచెల్ మార్ష్(కెప్టెన్), గ్జావియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నొలీ, టిమ్ డేవిడ్, బెన్ ద్వారుషీ, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మ్యాట్ కుహ్నేమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మ్యాట్ రెన్‌షా, మార్కస్ స్టోయినిస్, ఆడం జంపా, సియాన్ అబాట్(ట్రావెలింగ్ రిజర్వ్).

ధర్మఘంట

## ముందు కథలన్నీ రక్తపాతమే.. కానీ ఇది వేరు..




రాజేష్ మేరు, నవ్య చిట్యాల జంటగా కె. యశ్వంత్ కుమార్ సమర్పణలో వస్తున్న మూవీ 'లగ్గం టైం'. 20 సెంచ్యూరీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై కె.హిమ బిందు నిర్మించిన ఈ మూవీకి ప్రజోత్ కె వెన్నం దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఫిబ్రవరి 6న రిలీజ్ కాబోతుండగా.. తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో రాజేష్ మేరు మాట్లాడుతూ.. "లగ్గం టైం' కథ కంటే ముందు నేను విన్న కథలన్నీ కూడా రక్తపాతంతో కూడుకున్నవే. కానీ ఈ కథ విన్న వెంటనే సినిమాని చేయాలని అనిపించింది. ఎంతో కష్టపడి ఈ మూవీని తీశాం. అందరినీ ఆకట్టుకుంటుంది.ఫిబ్రవరి 6న అందరూ చూసి సపోర్ట్ చేయండి' అన్నారు. నిర్మాత కె. హిమబిందు మాట్లాడుతూ .. 'ఎన్నో కష్టాలు, ఎంతో ఖర్చు పెట్టి 'లగ్గం టైం'ని నిర్మించాం. మా సినిమాని ఫిబ్రవరి 6న రిలీజ్ చేయబోతోన్నాం. మా మూవీని చూసి బాగుందా? లేదా? అన్న అభిప్రాయాన్ని ఆడియెన్స్ చెబుతారని ఆశిస్తున్నాం. 'లగ్గం టైం'ని చూసి థియేటర్ నుంచి మనస్ఫూర్తిగా నవ్వుతూ వెళ్తారని మాత్రం గ్యారెంటీగా చెప్పగలను' అన్నారు.

## ఇది మిమ్మల్ని వెంటాడుతూనే ఉంటుంది




నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో సైకాలజికల్ డెప్త్, సోషల్ రిలెవెన్స్, హారర్ అంశాలతో రూపొందిన చిత్రం 'హనీ'. ఈ సైకలాజికల్ హారర్ మూవీ ఫిబ్రవరి 6న థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతుండగా..తాజాగా మేకర్స్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. 'ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ఫిలిం మేకింగ్ ప్రాసెస్ నేను చాలా ఎంజాయ్ చేశాను.ఇది మౌత్ టాక్‌తో నిలబడే సినిమా. మాకు ఉన్న బడ్జెట్లో థియేటర్స్‌కి తీసుకొచ్చి ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని నేను ఎప్పుడు ప్రయత్నం చేస్తూనే ఉన్నాను. ఫిబ్రవరి 6న దయచేసి ఒకసారి థియేటర్‌కి రండి. ఇది థియేటర్‌కి చాలా బాగుంటుంది.సినిమా మిమ్మల్నీ వెంటాడుతూనే ఉంటుంది. ఆలోచన రేకెత్తించే విధంగా ఉంటుంది. ఈ సమాజంలో ఆశ కోసం ప్రజలు ఏవేవో చేస్తున్నారు. ఇందులో ఒక డార్క్ సొసైటీని చూపించాము. కచ్చితంగా అందరిని ఆకట్టుకుంటోంది అనే నమ్మకం ఉంది' అని తెలిపాడు. కాగా.. కరుణ కుమార్ రచన, దర్శకత్వం వహించిన ఈ సైకలాజికల్ హారర్ మూవీని ఝాఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించారు. శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది.

## బిగ్‌బాస్ నుంచి హీరోగా.. అమర్‌లిదీప్ ఏం చేస్తాడో?



తెలుగు ఇండస్ట్రీలో ఇప్పటికే పదుల సంఖ్యలో హీరోలున్నారు. ఎప్పటికప్పుడు కొత్తవాళ్లు వస్తూనే ఉన్నారు. ఈ వారం కూడా తెలుగు బిగ్‌బాస్ ఫేమ్ అమర్‌దీప్ హీరోగా పరిచయమవుతున్న 'సుమతీ శతకం' అనే మూవీ విడుదలకు సిద్ధమైంది. ఒక్క ఛాన్స్ ఇవ్వండి ప్లీజ్ అని వేడుకుంటున్న అమర్‌దీప్.. ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడు? అసలు ఇంతకీ ఈ మూవీ సంగతేంటి? గతంలో బిగ్‌బాస్ నుంచి వచ్చి హీరోలు అయినవాళ్లు ఎక్కడున్నారు? ఇండస్ట్రీలో హీరోగా నిలబడటం అంత సులభం కాదు. తెలుగు రియాలిటీ షో బిగ్‌బాస్‌లో ఫేమ్ తెచ్చుకుంటున్న సొహైల్, సన్నీ లాంటి వాళ్లు.. ఆ క్రేజ్ నిజమనుకుని హీరోలుగా పలు మూవీస్ చేశారు. కాకపోతే రెగ్యులర్ రొటీన్ కమర్షియల్ మూవీసే చేయడంతో అవి సక్సెస్ కాలేదు. దీంతో కొన్నాళ్లకే ఇండస్ట్రీని పూర్తిగా వదిలేశారు. అమర్‌దీప్ కూడా కొన్నిరోజుల క్రితం ఇదే చెప్పాడు. బిగ్‌బాస్ ఓట్లు దేనికీ పనికిరావు అని అన్నాడు. కానీ ఇండస్ట్రీలో పరిస్థితులు కొత్త హీరోలకు కలిసొచ్చేలా ఉన్నాయా అంటే లేవనే చెప్పొచ్చు. ఎందుకంటే పాన్ ఇండియా కల్చర్ విపరీతంగా పెరిగిపోయిన తర్వాత తెలుగు ఆడియెన్స్.. చిన్న సినిమాలని అందులోనూ రొటీన్ కమర్షియల్ చిత్రాలు చూసేందుకు మునుపటిలా పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. అమర్‌దీప్ 'సుమతీ శతకం' ట్రైలర్ చూస్తుంటే ఇది కూడా సాధారణ సినిమాలానే అనిపిస్తుంది. దానికితోడు ఈ వారం దాదాపు 10 వరకు మూవీస్, థియేటర్లలోకి రానున్నాయి. వీటన్నింటిని దాటుకుని అమర్‌దీప్ చిత్రానికి ప్రేక్షకులు వస్తారా అనేది చూడాలి. అలానే రీసెంట్‌గా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడిన అమర్‌దీప్.. 'ఒక్క ఛాన్స్ ఒకే ఒక్క ఛాన్స్.. నేనేంటో చూపిస్తా. ఇది హిట్ కాకపోతే మరెప్పుడు ఇలా ఒక్క ఛాన్స్ అని అడగను. ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి. సుమతీ శతకం చూస్తారు. నేనేంటో మీకు తెలుస్తుంది' అని అన్నాడు. మరి ఈ మాట మీద ఎంతవరకు నిలబడతాడో చూడాలి?

## ఇలా జరుగుతుందని అస్సలు ఊహించలేదు..



కన్నడ కిచ్చా సుదీప్, వెండితెరపై అడుగుపెట్టి మూడు దశాబ్దాలు (30 ఏళ్లు) పూర్తి చేసుకున్నాడు. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన ఆయన, తన జర్నీపై ఎమోషనల్ నోట్‌ను విడుదల చేశాడు.కేవలం ఒక నటుడిగా మాత్రమే కాకుండా.. దర్శకుడిగా, నిర్మాతగా, సింగర్‌గా, 'బిగ్‌బాస్' హోస్ట్‌గా మల్టీ టాలెంటెడ్ హీరోగా గుర్తింపు పొందిన సుదీప్, ఇన్నాళ్లు ఆదరించిన ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరించారు. "ఎన్నో కలలతో ఇండస్ట్రీలోకి వచ్చిన ఒక సామాన్య కుర్రాడిని, ఈ రోజు ఈ స్థాయికి చేర్చింది కేవలం అభిమానుల ప్రేమే" అని సుదీప్ పేర్కొన్నారు. దర్శకనిర్మాతలు తనపై ఉంచిన నమ్మకం, తోటి నటీనటులు, సాంకేతిక నిపుణుల టీమ్ వర్క్ వల్లే ఇదంతా సాధ్యమైందని ఆయన గుర్తు చేసుకున్నారు. కన్నడ ఇండస్ట్రీ తనకు గుర్తింపునిచ్చిందని, ఇక్కడి మూలాలే తనను నిలబెట్టాయని చెబుతూ.. తెర వెనుక పనిచేసే ప్రతి ఒక్క లైట్ బాయ్ నుండి టెక్నీషియన్ వరకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. సినీ ప్రపంచంలో ఎన్నో కలలతో అడుగుపెట్టిన తాను ఈ స్థాయికి చేరుకుంటానని కలలో కూడా ఊహించలేదని ఆనందం వ్యక్తం చేశాడు.



## బాక్సాఫీస్‌పై 'బోర్డర్ 2' దూకుడు.. రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఘనంగా ఎంట్రీ

బాలీవుడ్‌లో క్లాసిక్ వార్ డ్రామాగా నిలిచిన 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'బోర్డర్ 2' (దీశీతీఊవతీ 2) బాక్సాఫీస్ వద్ద జైత్రయాత్రను కొనసాగిస్తోంది. సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో, అనురాగ్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పీరియడ్ వార్ డ్రామా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. దేశభక్తి భావోద్వేగాలు, యుద్ధ సన్నివేశాల భీకరత, సాంకేతిక నైపుణ్యం ఈ చిత్రాన్ని భారీ హిట్ దిశగా నడిపిస్తున్నాయి.విడుదలైన 10వ రోజుకే ఈ సినిమా కీలక మైలురాయిని అందుకుంది. ముఖ్యంగా రెండో ఆదివారం రోజున బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను నమోదు చేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. రెండో ఆదివారం ఒక్కరోజే సుమారు రూ.24.22 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించడంతో ఈ చిత్రం భారత్‌లో ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. తాజా గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ఈ సినిమా మొత్తం నెట్ వసూళ్లు రూ.301.89 కోట్లకు చేరుకున్నట్లు సమాచారం. అయితే అసలైన పరీక్ష ఇప్పుడే ప్రారంభమవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. వారాంతపు హైప్ తర్వాత సోమవారం నుంచి కలెక్షన్లు తగ్గే అవకాశం ఉండటంతో, దీర్ఘకాలంలో సినిమా ఎంత స్థాయిలో రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయినప్పటికీ మొదటి రెండు వారాల్లోనే ఈ స్థాయి వసూళు సాధించడం 'బోర్డర్ 2'కు ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపిస్తోంది. ఇదిలా ఉంటే, ఈ చిత్ర విజయోత్సాహంలోనే మేకర్స్ మరో కీలక ప్రకటన చేశారు. 'బోర్డర్ 3' ను కూడా అధికారికంగా ప్రకటిస్తూ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. టీ-సిరీస్ ఫిల్మ్స్ మరియు జెపి ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్, అహన్ శెట్టి, మోనా సింగ్, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో 'బోర్డర్' ఫ్రాంచైజీపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది.మొత్తంగా చూస్తే, దేశభక్తి కథాంశంతో వచ్చిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతూ, వరుస రికార్డులు సృష్టిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకా ఎలాంటి మైలురాళ్లు చేరుకుంటుందో అనేది సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## నా కెరీర్‌లో ఇది అత్యంత సవాలుతో కూడిన పాత్ర



అదితి రావ్ హైదరీ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. గతంలో 'రాక్‌స్టార్' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఆమె, ఇప్పుడు ఇమ్తియాజ్ అలీ క్రియేట్ చేసిన 'ఓ సాథీ రే' ద్వారా ఆయనతో కలిసి పని చేస్తోంది.నెట్‌ఫ్లిక్స్ నిర్మాణంలో వస్తున్న ఈ పీరియాడికల్ లవ్ స్టోరీపై అదితి స్పందిస్తూ.. ఇమ్తియాజ్ అలీతో పనిచేయాలనే తన చిరకాల కోరిక ఈ సినిమాతో నెరవేరిందని వెల్లడించింది. ఈ మూవీ షూటింగ్ సమయంలో ఇమ్తియాజ్ అలీ(ఎఎబితిజీళి ంశ్రీతి) పనితీరు తనను ఎంతగానో ఆకట్టుకుందని అదితి పేర్కొంది. "ఇమ్తియాజ్ మానిటర్ వైపు కూడా చూడరు, నేరుగా నటుల వైపు చూస్తూ సీన్ ఎలా వస్తుందో గమనిస్తారు. ఆయన ఎనర్జీ, అప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేసే తీరు నటిగా నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది" అని తెలిపింది. 'ఓ సాథీ రే' భావోద్వేగపరంగా చాలా లోతైన కథ అని, తన కెరీర్‌లో ఇది అత్యంత సవాలుతో కూడిన పాత్ర అని ఆమె చెప్పుకొచ్చింది. అయితే ఇలాంటి క్లిష్టమైన పాత్రలు చేయడమే ఒక నటిగా తనకు గొప్ప సంతృప్తిని ఇస్తుందని అదితి స్పష్టం చేసింది. ఇక ఈ సినిమాలో తన కో-స్టార్స్ గురించి కూడా అదితి ఆసక్తికర విషయాలు పంచుకుంది. 'గర్ల్ ఆన్ ఏ ట్రైన్' తర్వాత మళ్ళీ అవినాష్ తివారీతో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఒక మంచి స్నేహితుడని తెలిపింది. అలాగే అర్జున్ రాంపాల్‌ను యూనివర్సల్ క్రష్‌గా చెప్తూ ఆయన సెట్స్‌లో చాలా ప్రొటెక్టివ్‌గా ఉంటారని ప్రశంసించింది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు పంకజ్ త్రిపాఠితో కలిసి 'పారివారిక్ మనోరంజన్' అనే చిత్రంలోనూ, అలాగే ఒక సౌత్ థ్రిల్లర్ మూవీలోనూ తాను నటిస్తున్నట్లు అదితి అప్‌డేట్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ అదివి రావు కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

# వీధి కుక్కల దాడిలో 9 గొర్రెలు మృతి




గుండాల మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఘటన

భయాందోళనలో స్కూల్

వెళ్లే చిన్నారులు,ప్రజలు

ప్రాణాల అరిచేతిలో పెట్టుకుని పనులు చేసుకుంటున్న పల్లెవాసులు×వీధి కుక్కల బారినుండి ప్రజలను కాపాడండి

**ధర్మఘంట ఫిబ్రవరి 02 గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో వీధి కుక్కల దాడిలో 9 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కలకలం రేపింది. బాధితులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మండల కేంద్రానికి సమీపంలోని గొర్రెల కాపరి దేవనబోయిన సోమనరసయ్య కు చెందిన గొర్రెల దొడ్డిలోకి ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో వీధి కుక్కలు దూరి, గొర్రెలపై దాడి చేసి గొంతులు కొరికేయడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.వీధి కుక్కలు దాడిలో 9 గొర్రెలు మృత్యువాత పడగా,మరో 4 గొర్రెలు తీవ్ర గాయాలై ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాయి.సమయానికి గొర్రెల కాపరి అక్కడికి చేరుకోవడంతో భారీ నష్టం తప్పినట్లు,లేకపోతే మొత్తం గొర్రెల మందకే ప్రమాదం ఏర్పడేదని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది.తీవ్రంగా నష్టపోయిన గొర్రెల కాపరి దేవనబోయిన సోమనరసయ్య కు జరిగిన నష్టాన్ని గుర్తించి తగిన ఆర్థిక సహాయం అందించి, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్,వార్డు సభ్యుడు పండుగ ఉపేందర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు .బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ,సంబంధిత అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల భద్రతే ఆపరేషన్ స్మైల్ లక్ష్యం

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా.

అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ 12, విజయవంతం.

కమీషనరేట్ పరిధిలో 166 మంది బాలలు విముక్తి, 20 కేసులు నమోదు.

**ధర్మఘంట,ఫిబ్రవరి02,రామగుండం :**బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి సంవత్సరం రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన, వదిలివేయబడిన, అలాగే కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్ళు, వివిధ కంపెనీలు మరియు రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా అవసరమైతే చిల్డ్రన్ హోమ్‌లకు పంపించడం జరుగుతుంది.ఇదీనిలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్ 12 వ కార్యక్రమాన్ని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ అన్నారు రామగుండము కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్‌కు ఒక ఎస్.ఐ,నలుగురు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ 12 వ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా, మొత్తం 166 మంది బాల బాలికలను గుర్తించినట్లు వెల్లడించారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో బాలురు 30, బాలికలు 18, మొత్తం 48 మందిని గుర్తించి, 05 కేసులు నమోదు చేసి 05 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. మంచిర్యాల జిల్లా పరిధిలో బాలురు 93, బాలికలు25, మొత్తం118 మందిని గుర్తించి, 15 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు గానీ, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గానీ, లేదా తప్పిపోయిన, వదిలివేయ బడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ లేదా డయల్ 100కు సమాచారం




అందించాలని ప్రజలను కోరారు. బాల కార్మికులను నియమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

# ప్రభుత్వ వ్యవస్థల్లో అవినీతి-ప్రైవేటు సెక్టార్ లో దోపిడి...

భారతదేశంలో సత్వర సేవల కోసం సామాన్యుడు 78 ఏళ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నాడు. ఇంకా ఎన్నాళ్ళు ఎదురుచూడాలో తెలియని అయోమయ పరిస్థితి నేడు దేశంలో నెలకొని ఉంది.దీనికి కారణం దేశాన్ని ఏలిన, ఏలుతున్న,భవిష్యత్ లో ఏలబోతున్న దేశాధినేతల నిర్ణయాలు మాత్రమే.ఇన్నాళ్లు అయినా దేశంలో సగటు మానవునికి అవసరమైన సంస్కరణలు చేయకపోవడం, కొన్ని చేసినా ఆచరణాత్మక అమలుకు నోచుకోకపోవడంనానాటికి అవినీతి,దోపిడీ యధేచ్ఛగా కలిసి ప్రయాణం చేస్తూ మళ్ళీ మళ్ళీ దేశంలోని సామాన్యుడిని ఎక్కిరిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి భూతం ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు ప్రజల అవసరాలను తీర్చేందుకు నిజాయితీగా పని చేయాల్సిన ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వ్యవస్థను పూర్తిగా అవినీతిమయం చేశారు.మనిషి నిద్రలేచింది మొదలు నిద్రపోయే వరకు, పుట్టింది మొదలు చచ్చిపోయే వరకు,కింది నుండి పై దాకా, గ్రామ పంచాయితీ నుండి ప్రధాన మంత్రి కార్యాలయం వరకు అవినీతి లేకుండా అడుగు ముందుకు పడదు.చివరికి పాలకులను ఎన్నుకొనే ఓటును కూడా అవినీతికి కేరాఫ్ గా మార్చివేశారు.ఎన్నికల్లో పోటీ చేయడంలో అవినీతి,ఓటు అడగడంలో అవినీతి,గెలిచాక పని చేయాలంటే అవినీతి,ఫైలు కదలాలంటే అవినీతి,పైరు తడవాలంటే అవినీతి,పంట కొనాలంటే అవినీతి,ఇంట్లో బ్రతకాలన్నా అవినీతి,ఒంట్లో ప్రాణం నిలవాలన్నా అవినీతి, పోయిన ప్రాణం కట్టెల్లో కాలాలన్నా అవినీతి,కాలిన బూడిద అక్కడి నుండి ఎత్తాలన్నా అవినీతే...“ఇందు గలదు అందులేదను సందేహం వలదు.. .ఎందెందు వెతికినా అవినీతి అందందే కలదు“ అన్నట్లుగా ఏ ప్రభుత్వ శాఖ చూసినా ఏమున్నది గర్వకారణం. .? సర్కార్ వ్యవస్థ సమస్తం సర్వం అవినీతికి సమర్పయామి. దేశంలో అవినీతి అధికారికంగా హక్కుగా మారిపోయింది. అవినీతి చేసేవాడు,అవినీతిని అరికట్టేవాడు మాత్రమే కాదు, సామాన్యుడు కూడా సహజంగానే అందులో భాగమై పోయాడు .అంతలా భారత్ అవినీతిలో అందలమెక్కి ఎవరికీ అందకుండా ముందుకు దూసుకుపోతుంది. ప్రైవేటు వ్యవస్థల్లో దోపిడే ధ్యేయం ప్రైవేటు రంగాలు ధనార్జనే ధ్యేయంగా లాభాల కోసం సేవల తగ్గింపు చేసి పని చేస్తాయి.ఇది దోపిడీకి దారితీస్తుంది.ఏ ప్రైవేటు సెక్టార్ చూసినా తక్కువ వేతనాలు,అధిక పని గంటలు, సౌకర్యాల లోపంతో కార్మికులు బాధపడుతుంటారు.ఇక్కడ ధనవంతులకు మాత్రమే మెరుగైన సేవలు అందిస్తారు, పేదలు నష్టపోతారు.యుకె యాంటీ-కరప్షన్ స్ట్రాటజీ ప్రకారం. .ప్రైవేటు రంగాలలో సీక్రెసీ మరి యు కాంప్లెక్సిటీ వల్ల అవినీతి పెరుగుతుంది. దానికి కూడా పాలకుల అవినీతి విధనాలే కారణం .ప్రైవేట్ సెక్టార్ సామాన్యుడికి సరసమైన సేవలు అందకుండా చేసి,సమాజంలో అసమానతలు పెంచుషి తుంది. అసలు విషయం ఏమిటంటే ప్రజలకు ప్రభుత్వం చౌకగా అందివ్వాల్సిన వాటిని పాలకులే ప్రైవేట్ సంస్థలు నడుపుతూ అక్కడ అధక ధరలకు అమ్ముకుంటారు. అది విద్య అయినా వైద్యం అయినా ఇంకేదైనా అమ్ముకోవడం ,సొమ్ము చేసుకోవడం,దోచుకున్న సొమ్ముతో మళ్ళీ ఓట్లు కొనడం అధికారంలోకి రావడం మళ్ళీ అవినీతికి అవసరమైన విశాలమైన దారులు వేసుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో అవినీతి మరియు దోపిడి ప్రభుత్వ వ్యవస్థల్లో అంతులేని అవినీతి,ప్రైవేటు వ్యవస్థల్లో భరించలేని దోపిడి వల్ల ఎదురయ్యే సమస్యలు సగటు మనిషి జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అందాల్సిన సేవలు సమయానుకూలంగా,సరసమైన ధరలో అందడం లేదు.ఇది పాలకుల బాధ్యతారాహిత్యం మరియు వ్యవస్థాగత లోపాల వల్ల ఏర్పడుతోంది.ఈ కారణం చేత దేశంలో సామాన్యుడికి సకాలంలో సేవలు అందించడానికి అవసరమైన మార్పులు మరియు సంస్కరణలు మృగ్యమై పోయాయి. ముఖ్యంగా ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు మరియు అగ్నిమాపక సేవల ప్రభుత్వ వ్యవస్థలు అవినీతి మయమై, అంతులేని లంచాలు మరియు రాజకీయ ఒత్తిళ్లతో భారతదేశంలో అవినీతికి కేంద్రాలుగా మారాయి. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సర్వేల ప్రకారం..ఇండియా పోలీసు శాఖ ప్రపంచంలోనే అత్యంత అవినీతి శాఖల్లో ఒకటిగా నిలిచింది. ఈ శాఖలో లంచాలు ఇవ్వకుండా ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయడం, ఇన్వెస్టిగేషన్ నిర్వహించడం అసాధ్యం. రాజకీయ ఒత్తిళ్లు,అసమర్థత, బ్యూరోక్రటిక్ రెడ్ టేప్ వల్ల అవినీతి పెరుగుతోంది.పోలీసు శాఖలో రాజకీయ ఇంటర్‌ఫెరెన్స్ వల్ల క్రైమ్ రేట్లు తక్కువ చూపడానికి కేసులు రిజిస్టర్ చేయకుండా ఉంటారు. అగ్నిమాపక శాఖలో ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్స్ ,ఆడిట్‌లలో లంచాలు సర్వసాధారణం,ఇది సేవలు ఆలస్యమవ్వడానికి దారితీస్తుంది.ఇది మిగతా శాఖలకు మినహాయింపు ఏమీ కాదు.మొత్తం వ్యవస్థలు కలుషితమై సామాన్యుడికి భద్రతా సేవలు అందకుండా చేస్తున్నాయి.ఇది రూల్ ఆఫ్ లా,మానవ హక్కులను దెబ్బతీస్తున్నాయి. సామాన్యుడికి సత్వర సేవల కోసం అవసరమైన సంస్కరణలు మరియు మార్పులు ప్రభుత్వ మరియు ప్రైవేటు వ్యవస్థల్లో అవినీతి,దోపిడి తగ్గించడానికి దేశంలో కఠినమైన వివిధ సంస్కరణలు అవసరం చాలా ఉంది.ఇవి వాల్యూ-బేస్డ్, కంప్లయన్స్-బేస్డ్,రిస్క్ మేనేజ్‌మెంట్ మరియు అవేర్‌నెస్-బేస్డ్ అప్రోచ్‌లపై ఆధారపడతాయి .ప్రభుత్వ రంగ సంస్కరణల్లో ట్రాన్స్‌పరెన్సీ మరియు అకౌంట బిలిటీ పెంచడం,డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా బడ్జెట్, స్పెండింగ్ ట్రాన్స్‌పరెంట్ చేయడం,పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ మెరుగుపరచడం వల్ల అవినీతి తగ్గుతుంది. పోలీసు శాఖలో సివిల్ సొసైటీతో సహకారం,యాంటి-కరప్షన్ డిపార్ట్‌మెంట్స్ ఏర్పాటు, రొమేనియా మోడల్ లాగా బ్యూరోక్రసీ రైట్‌సైజింగ్ ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య తగ్గించి,నిర్ణయాలు వేగవంతం చేయడం.పోలీసు రిఫార్మ్స్ లో ప్రకాష్ సింగ్ కేసు సూచనలు అమలు చేయడం, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు క్రైమ్ రిపోర్టింగ్ ప్రకటించడం .పెనాల్టీలు మరియు లీగల్ రిఫార్మ్స్ లో అవినీతి చట్టాలు బలోపేతం, ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ లాగా జి20 యాంటి-కరప్షన్ మినిస్టీరియల్ మీటింగ్ లు పెట్టడం,ఏఐని ఉపయోగించి అవినీతి డిటెక్ట్ చేయడం చేయాలి.ప్రైవేటు రంగ సంస్కరణల్లో రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్ తప్పనిసరి చేసి, ప్రైవేటు సంస్థలపై కఠిన నిబంధనలు,కార్మిక హక్కుల రక్షణ,యుకె స్ట్రాటజీ లాగా, పబ్లిక్ సెక్టర్‌లో కరప్ట్ ఇన్‌సైడర్లను తొలగించడం వంటి చర్యలు తీసుకోవాలి .పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్స్ తో ప్రభుత్వ నియంత్రణతో ప్రైవేటు ఇన్నోవేషన్ కలిపి సేవలు మెరుగుపరచడం, నాన్-కోర్ డ్యూటీలు ప్రైవేటు కు అప్పగించడం,అవేర్‌నెస్ మరియు పార్టిసిపేషన్ లో భాగంగా సివిల్ సొసైటీ,ఎన్జీవోలు పోలీసు స్టేషన్‌లు అసెస్ చేయడం ,నేషనల్ యాంటి- కరప్షన్ స్ట్రాటజీతో రెగ్యులేటర్ ద్వారా అవినీతి తగ్గించడం చేయాలి .ప్రభుత్వ మరియు ప్రైవేటు వ్యవస్థల్లో అవినీతి, దోపిడి సమస్యలు పాలకుల బాధ్యతా రాహిత్యం వల్లే పెరుగుతున్నాయి .సామాన్యుడికి సత్వర, సరసమైన సేవలు అందాలంటే ట్రాన్స్‌పరెన్సీ, అకౌం టబిలిటీ, డిజిటల్ రిఫార్మ్స్, పీపీపీ మోడల్స్ అవసరం ఎంతైనా ఉంది.ఇవి అమలు చేస్తే పోలీసు మరియు అగ్నిమాపక సేవలు మాత్రమే కాదు అన్ని ప్రభుత్వ వ్యవస్థలు మెరుగుపడి, సమాజం లో విశ్వాసం పెరుగుతుంది.పబ్లిక్ డిబేట్, సంస్కరణల అమలు పాలకుల బాధ్యతగా మారుతుం ది. గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.



## ఖని“ లో సమ్మక్క-సారాలమ్మ జాతర హుండీలా లెక్కింపు.

గత జాతర కంటే 8,86,195 రూపాయలు ఎక్కువ

మొత్తం ఆదాయం 57,74,884రూపాయలు

జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఈవో కాంత రెడ్డి



**ధర్మఘంట,ఫిబ్రవరి02,రామగుండం :** గోదావరిఖని లో జరిగిన సమ్మక్క సారాలమ్మ జాతరకు సంబందించిన 44 హుండీల లెక్కింపు సింగరేణి బి గెస్ట్ హౌస్ పక్కన సారాలమ్మ గుడి ఆవరణలో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ మనోహర్ వారి పోలీస్ బందొబస్త్ మధ్యలో జాతర పూజ కమిటీ సీనియర్ సభ్యులు గుండబోయిన వెంకన్న కొబ్బరి కాయ కొట్టి హుండీల లెక్కింపు ప్రారంభించారు. ఈ లెక్కింపులో శ్రీ వెంకట అన్నమాచార్య సేవ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మమత రెడ్డి ఆధ్వర్యంలో 80మంది సేవ సమితి మహిళలు కొందరు మహిళా సేవకురాళ్లు హుండీలా లెక్కింపులో పాలుగోన్నారు. ఈ హుండీలా ద్వారా వచ్చిన ఆదాయం31,26,324రూపాయలు వేలం పాట ద్వారా వచ్చిన ఆదాయం 19,89,000రూపాయలు టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం 6,59,560రూపాయలు రాగ మొత్తము ఆదాయం 57,74,884రూపాయలు, బంగారం 2గ్రాములు 900మిల్లి గ్రాములు వెండి 798గ్రాములు. గత జాతరలో కంటే ఈ జాతరకు 8,86,195రూపాయలు ఎక్కువ ఆదాయం. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏసి నాయిని సుప్రియ, రామగుండం డిప్యూటీ తాసిల్దార్ బి.లక్ష్మి, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ జాతర కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, ఈవోకాంత రెడ్డిల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం ముగిసింది.

## మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**ధర్మ ఘంట,ఫిబ్రవరి 02,కోదాడ:-** కోదాడ పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి.కాంగ్రెస్ పార్టీ పాలనకు విసిగిపోయిన కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామాలు చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. కోదాడ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిదేశీ లక్ష్మీ ముత్తయ్య ఆధ్వర్యంలో సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నేడు కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ..కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.

## జనవాసాల మధ్య ‘నరకం‘..నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కోళ్ల ఫారాల నిర్మాణం!

వెల్లువెత్తుతున్న రోగాల ముప్పు..

తుంగలో తొక్కిన నిబంధనలు!!అధికారుల మౌనం..అనుమానాల వెల్లువ!





**ధర్మ ఘంట,ఫిబ్రవరి 02 మర్రిగూడ :** గ్రామాల్లో ప్రశాంతత కనుమరుగ వుతోంది .నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో నిబంధనలను తుంగలో తొక్కి, జనవాసాలకు చేరువలో వెలుస్తున్న అక్రమ కోళ్ల ఫారాలు సామాన్య ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ఇప్పటికే ఉన్న ఫారాల నుంచి వస్తున్న దుర్వాసనతో సతమత ̆మవుతుంటే, తాజాగా మరో కొత్త ఫారం నిర్మాణం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ప్రస్తుతం ఉన్న కోళ్ల ఫారాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పరిసర ప్రాంతాలన్నీ కలుషితమవుతున్నాయి.ఈగలు, దోమలతో ప్రజలు కనీసం అన్నం తినలేని పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు ,వృద్ధులు అంటువ్యాధుల బారిన పడుతున్నారు.శ్వాసకోశ ఇబ్బందులతో ప్రజలు నరకం చూస్తున్నారు.కోళ్ల ఫారాల ఏర్పాటుకు సంబంధించి కాలుష్య నియంత్రణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం నిర్దిష్ట దూర పరిమితులు ఉన్నాయి. కానీ, అవేమీ పట్టించుకోకుండా గతంలో ఎంపీడీఓకు,పంచాయతీ కార్యదర్శి లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్వేనెంబర్ 581లో ఎటువంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న కోళ్ల ఫారం షెడ్ లపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అసలు ఈ కొత్త నిర్మాణానికి పంచాయతీ అనుమతి ఉందా?స్థానిక ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణం ఎలా మొదలైంది?ఇప్పటికే ఉన్న సమస్య చాలదన్నట్టు,మరో ఫారం వస్తే ఈ ప్రాంతంలో నివసించడం సాధ్యమేనా? అని గ్రామస్తులు అధికారులు ప్రశ్నిస్తున్నారు.

ధర్మఘంట

# ప్రాణం తీసిన వ్యామోహం

**నాంపల్లిలో దారుణం.. తల్లి, చిన్నారిని పెట్రోల్ పోసి తగులబెట్టిన కిరాతకురాలు**

**ధర్మఘంట ఫిబ్రవరి 02: నాంపల్లి** నాంపల్లి మండలంల కేతపల్లి గ్రామంలో ఘటన తన దారికి అడ్డుగా ఉందని ఓ ఇల్లాలుని, ఆమె చంకలో ఉన్న పసివాడిని పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన ఉదంతం నాంపల్లి మండలంలో కలకలం రేపింది. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితురాలు మీసాల సుజాత పోలీసుల ఎదుట లొంగిపోవడంతో ఈ దారుణానికి సంబంధించిన దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళ్తే.కేతపల్లి గ్రామానికి చెందిన నగేష్‌తో నిందితురాలు సుజాతకు గత కొంతకాలంగా అక్రమ సంబంధం ఉంది. ఈ విషయం నగేష్ భార్య మమతకు తెలియడంతో కుటుంబంలో గొడవలు మొదలయ్యాయి. గ్రామ పెద్దలు పంచాయితీ నిర్వహించి నగేష్‌ను మందలించడంతో, అతను సుజాతను దూరం పెట్టి తన భార్యాపిల్లలతో కలిసి ఉంటున్నాడు. కనీసం ఫోన్ కాల్స్ కూడా ఎత్తకపోవడంతో సుజాత కక్ష పెంచుకుంది.ముందస్తు పథకం ప్రకారం దాడి మమతను చంపేస్తేనే నగేష్ తనకు దక్కుతాడని భావించిన సుజాత, జనవరి 31న పక్కా ప్లాన్ వేసింది. స్థానిక కిరాణా షాపులో పెట్రోల్ కొనుగోలు చేసి, ఒక బాటిల్‌లో సిద్ధం చేసుకుంది. ఒకవేళ పెట్రోల్ పోసినా మమత తప్పించుకుంటే




దాడి చేయడానికి వెంట కత్తిని, కారంపొడిని కూడా సంచిలో తీసుకెళ్లింది.తల్లీబిడ్డల సజీవ దహనం మమత ఇంటి వద్ద ఉండగా సుజాత ఒక్కసారిగా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పు అంటించింది. ఆ సమయంలో మమత చంకలో ఉన్న ఆమె చిన్న కుమారుడు అద్విక్ నందన్‌కు కూడా మంటలు అంటుకున్నాయి. తీవ్ర గాయాల పాలైన మమత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, చిన్నారి అద్విక్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. ఈ అమానుష ఘటన తర్వాత పరారీలో ఉన్న సుజాత, పోలీసుల విచారణకు భయపడి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయింది. ఇంటరాగేషన్‌లో తన నేరాన్ని అంగీకరించిందని నాంపల్లి సి.ఐ. రాజు మీడియా సమక్షంలో తెలిపారు. నిందితురాలిని కోర్టులో హాజరుపరిచి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## వికసిత్ భారత్ పేరుతో పేదలకు మొండి చేయి

**ధనికుల ఆస్తులు రెట్టింపు చేసే బడ్జెట్**

**పిసిసి మెంబర్ మహ్మద్ జావేద్ ఆరోపణ**



**ధర్మఘంట. ఫిబ్రవరి 02. హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ అనే పేరుతో పేదల కు మొండి చేయి చూపి ధనికుల ఆస్తులను రెట్టింపు చేసేలా ఉందని పీసీసీ మెంబర్ మహమ్మద్ జావేద్ విమర్శించారు. బడ్జెట్ ప్రధానంగా మౌలిక సదుపాయాలు రక్షణ మూలధన వ్యయాలపై దృష్టి సారించడంతోపాటు పన్నుల పెంపులు సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్స్ టాక్స్ వంటివి ఉండడంతో దీనివల్ల సామాన్యులకు ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పన్ను భారం పెంచిన మధ్యతరగతి రైతులకు నిరాశే మిగిల్చిందని అన్నారు. రైతు సాయం పీఎం కిసాన్ నిధిని కూడా పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి సరైన ప్రాధాన్యత కల్పించకపోవడం ఘోర అన్యాయమని ఆయన మండిపడ్డారు.సాగునీటి, రహదారి, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సహకార ఫెడరలిజం స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. రాష్ట్ర అభివృద్ధిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోందని హెచ్చరించారు.తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్ర హక్కుల విషయంలో మౌనంగా ఉన్న బీజేపీ ఎంపీలు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడకపోవడం సిగ్గుచేటని అన్నారు.

## తెలంగాణకు మొండి చేయి, సామాన్యునికి అందని ద్రాక్ష కేంద్ర బడ్జెట్

**– కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి**




**ధర్మ ఘంట ఫిబ్రవరి 02,సూర్యాపేట :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2026– 27 బడ్జెట్ తెలంగాణకు మొండి చేయి ఇచ్చి సామాన్యుడికి అందని ద్రాక్షలా మారిందని సోమవారం విక్రమ్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై సవతి తల్లి ప్రేమను చూపిస్తూ మొండి చేయి ఇచ్చి తెలంగాణకు అన్యాయం చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిది అని అన్నారు.అదేవిధంగా బడ్జెట్ పూర్తిగా సామాన్యులకు ,పేదలకు , రైతులకు మధ్యతరగతి ప్రజలకు ఇల్లు కట్టుకోవడానికి అవకాశం లేకుండా, అదే విధంగా కిందిస్థాయి ప్రజలకు విద్యా వైద్యం అందుకోకుండా కార్పొరేట్ విద్యా వైద్యానికి పెద్దపీట వేశారు అని అన్నారు.ఎన్డీఏ కూటమి ఉన్న రాష్ట్రాలలో అధిక బడ్జెట్ కేటాయించి తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం మూడు హైస్పీడు రైల్లో వంటివి ఇచ్చి చేతులు దులుపుకోవడం అన్యాయమని అన్నారు. కేంద్ర బడ్జెట్ పూర్తిగా మేడిపండు లాగా ఉన్నదే గాని వారు చెబుతున్నట్టు దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం గాని, పేదరికాన్ని నిర్మూలించే విధంగా గాని ఏమాత్రం లేదని అన్నారు. ఈ బడ్జెట్ని బిజెపి వారు తప్ప మిగతా వారందరూ వ్యతిరేకిస్తున్నారని అన్నారు.ఇకనైనా బిజెపి ప్రభుత్వం సామాన్యులు మధ్యతరగతి ప్రజలు పేదలు బతికేలా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే విధంగా బడ్జెట్ ను సవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్,టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసన్న, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సురం రేణుక,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు భీమనపల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

## సింగరేణి మారు పేర్లు విజిలెన్స్ వారసుల సమస్యలకు మోక్షం..

**కార్మికుల పిల్లలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**


**ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**



**ధర్మఘంట,ఫిబ్రవరి02,రామగుండం:** సింగరేణిలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మారు పేర్లు, విజిలెన్స్ కేసుల సమస్యను పరిష్కరించి, కార్మిక బిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. సోమవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి, మెడికల్ ఇన్వాలిడేషన్ పద్ధతిలో వారసులకు ఉద్యోగాలు ఇచ్చే విషయంలో వారిని మోసం చేసిందని మక్కన్ సింగ్ విమర్శించారు. విజిలెన్స్ విచారణల పేరుతో కార్మికుల పిల్లలను ఇబ్బందులకు గురిచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పని నైజం అని భూపాలపల్లి సభలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి వారసుల సమస్యల పరిష్కారానికి కృతనిశ్చయంతో ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే అధికారిక సమావేశం మారు పేర్లు మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల పరిష్కారంపై ఇప్పటికే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సోషల్ మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కోల్ ఏరియాకు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రభుత్వం ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.సింగరేణి కార్మిక బిడ్డల ఆవేదనను అర్థం చేసుకుని, వారి ఉద్యోగ భద్రతకు హామీ ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, మంత్రి శ్రీధర్ బాబు కి రామగుండం నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు లక్క శ్రావణ్ గౌడ్, పర్తపల్లి హరీష్, జక్కు శ్రావణ్, డిష్ బాబు , సందీప్, ఓం ప్రకాష్, దాన్నడ రాజు, ఆవుల రవి, ప్రదీప్ పాల్గొన్నారు .

## మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణలో అధికారులకు శిక్షణ తరగతులు...

**అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జే అరుణశ్రీ.**





**ధర్మఘంట,ఫిబ్రవరి02,రామగుండం:** మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం ఎన్ టి పి సి కాకతీయ కల్యాణ మండపంలో జిల్లా స్థాయిలో ప్రిసైడింగ్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు కేడం శ్రీనివాస్, ఎన్. రాజేందర్ రెడ్డి,కె.కృష్ణా రెడ్డి, జి.అంజన్ కుమార్ లు పి.ఓ లు , ఎ.పి.ఓ లు పోలింగ్ రోజు నిర్వర్తించాల్సిన విధుల గురించి అవగాహన కల్పించారు. పి.ఓ లు , ఎ.పి ఓ లుగా అంతర్గాశీ, ధర్మారం, ఎలిగేడు, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి ,పెద్దపల్లి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ తదితర మండలాలకు చెందిన ఉపాధ్యాయులను ఎంపిక చేసారు. రామగుండం నగర పాలక సంస్థ నుండి 332 మంది ,పెద్దపల్లి మునిసిపల్ నుండి 89 మంది, ,మంథని మునిసిపల్ నుండి 31 మంది ,సుల్తానాబాద్ నుండి 36 మంది పి.ఓ లుగా ఎంపిక కాగా ఉదయం పూట వారికి శిక్షణ ఇచ్చారు. అంతే మొత్తంలో ఉన్న అసిస్టెంట్ పి.ఓ లకు మధ్యాహ్నం శిక్షణ ఇచ్చారు. మంథని ,పెద్దపల్లి,సుల్తానాబాద్ మునిసిపల్ కమిషనర్ లు మనోహర్,వెంకటేష్,రమేష్, నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర, అసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ . ఓ ఆంజనేయులు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ . మున్సిపల్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమశీ లో పాల్గొన్నారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. పద్మజా రాణి శిక్షణా శిబిరాన్ని సందర్శించారు.

## మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని.**

**మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్.**




**ధర్మఘంట, ఫిబ్రవరి 02, కరీంనగర్ :** మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం జరగాలన్నారు. పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డు లకు టార్చిలైట్లు, ఫైబర్ లాఠీలు అందజేసిన అర్జీ.వన్ జి.ఎం.లలిత్ కుమార్..

**ఏఐటియుసి కృషి వల్ల సెక్యూరిటీ సిబ్బంది కి సౌకర్యాలు కల్పించిన యాజమాన్యం.**

**గుర్తింపు సంఘం ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట్ స్వామి.**




**ధర్మఘంట,ఫిబ్రవరి02,రామగుండం :**సింగరేణి ఆర్జీ.వన్ ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డు లకు టార్చిలైట్లు ఫైబర్ లాఠీలు అర్జీ.వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అందజేశారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అర్జీ.వన్ ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట్ స్వామి పేర్కొన్నారు. సోమవారం అర్జీ.వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో రెడ్డి వెంకట్ స్వామి మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం అర్జీ.వన్ చెక్ పోస్ట్ లలో ఆధునిక వసతులు కల్పించాలని, ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని సెక్యూరిటీ గార్డు లకు టార్చిలైట్లు ఫైబర్ లాఠీలు, డ్రెస్ మెటీరియల్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన మేరకు యాజమాన్యం స్పందించి వాటిని అమలు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. చెక్ పోస్ట్ లలో ఫర్నిచర్ ఏర్పాటు తో పాటు సెక్యూరిటీ గార్డు లకు టార్చిలైట్లు ఫైబర్ లాఠీలు అందజేసిన అర్జీ.వన్ జనరల్ మేనేజర్ కు ఏఐటియుసి పక్షాన, సిబ్బంది తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి పక్షాన ఎప్పటికప్పుడు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన సందర్భంగా వాటి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న వీరారెడ్డి కి సిబ్బంది పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ లు చంద శ్రీనివాస్, మహ్మద్ అక్బర్ అలీ, జమెదార్లు బి తిరుపతి , మురళి కృష్ణ , బోయినఓదెలు ,శ్రీనివాస్ ,మొండయ్య,కె.సదానందం, ఇంటెలిజెన్స్ టీం రాధాకృష్ణ, మధు, తిరుపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు

## పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సి.ఎం.కప్...

**అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్.**




**ధర్మఘంట ,ఫిబ్రవరి02, రామగుం డం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ అంతర్గాం టి.టి.ఎస్.లో పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సి.ఎం.కప్ ఆటల పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రీడలు నిర్వహించారు. క్రీడా ప్రారంబోత్సవాన్ని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, ఎం.పి.డి.ఓ. తిరుపతి, ఎం.ఇ.ఓ. ఏకాంబరం, అంతర్గాం సర్పంచ్ రవి కుమార్, పి.ఇ.టి.లు శోభారాణి, తిరుపతి, మౌనిక,నిర్మల వివిధ పాటశాలల అధ్యాపకులు, ఉన్నతాదికారులు కబడ్డీ ఆటలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఈ క్రీడల్లో అంతర్గాం, పోట్యాల గ్రామాల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. అలాగే ఈ పోటిల్లో గెలిచిన విజేతలకు మంగళవారం రోజున బహుమతి ప్రాదానం చేయబడుతుందని,ఈ కార్యక్రమములో మెడికల్ క్యాంప్ ను కూడా నిర్వహించటం జరిగిందని.ఈ కార్యక్రమంలో అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, ఎం.పి.డి.ఓ. తిరుపతి, ఎం.ఇ.ఓ. ఏకాంబరం,టీ టీ ఎస్ అంతర్గాం సర్పంచ్ రవి కుమార్ నాయక్, పి.ఇ.టి.లు శోభారాణి, తిరుపతి, మౌనిక, నిర్మల, అంతర్గాం, పోట్యాల గ్రామాల క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

ధర్మఘంట

# రెండేళ్లలోనే మార్పుచూపించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం





**సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన**

**సంక్షోభంలో రాష్ట్రాన్ని రెండేళ్లలో సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దాం**

**అభివృద్ధి సంక్షేమ కార్యాక్రమాలను వేగవంతంగా ప్రజల్లోకి చేర్చండి**

**ఆధునీకరించిన ఐ&పిఆర్ వెబ్‌సైట్ ను ప్రారంభించిన**

**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

ఏ మార్పు కావాలని తెలంగాణ ప్రజలు ప్రజాప్రభుత్వంపై విశ్వాసం ఉంచారో రెండేళ్లలోనే ఆ మార్పు స్పష్టంగా చూపించి ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి అన్ని రంగాలలోనూ మరీ ముఖ్యంగా ఆర్థికరంగంలో పెను సంక్షోభమని ఈ పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక్కోమెట్టు పేర్చుకుంటూ సంక్షోభం నుంచి గట్టెక్కుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతున్నాయని అన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వరకు అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాయన్నారు. ఈ మార్పులను ప్రజలకు సమర్ధవంతంగా చేరవేయడంలో ప్రజా సంబంధాల శాఖ పాత్ర అత్యంత కీలకం. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వేగవంతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆధునీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలనను రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెట్టాం. రెండేళ్ల కాలం మరీ తక్కువే కానీ ప్రభుత్వం సాధించిన విజయాలు మాత్రం అత్యద్భుతం. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టాం. ఎన్నికల్లో హామీలు ఇవ్వకపోయినా ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశాం. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నాం. ఆర్థికవృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఒకవైపు ప్రపంచ నగరాలతో పోటీ పడే లక్ష్యాలను నిర్దేశించుకొని మరోవైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తూ, ద్విముఖ వ్యూహంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను రెండేళ్లలో దేశానికి రోల్‌మోడల్‌గా నిలబెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ&పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సీపీఆర్‌వో జి. మల్సూర్, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డిఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్ రమణ. తదితర అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సమీక్ష.







**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి సభా ప్రాంగణ పరిశీలన**

**ధర్మఘంట, ఫిబ్రవరి 02,కరీంనగర్** :ఈ నెల 5వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా పర్యటనను పురస్కరించుకుని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం నాడు చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ సభా ప్రాంగణం, హెలిపాడ్,పార్కింగ్ స్థలాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సభా ప్రాంగణ మ్యాప్ ఆధారంగా భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, బారికేడ్ల నిర్మాణ శైలిని సీపీ పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బారికేడ్ విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు మరియు భౌగోళిక పరిస్థితులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వివరించారు. సభకు వచ్చే వాహనాల కోసం కేటాయించిన పార్కింగ్ స్థలాలను పరిశీలించి, ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సీపీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధికి ఊరేసిన మోడీ ప్రభుత్వం

**చట్టంలో ఉన్న హక్కులు కోల్పోయే**

**కేంద్రం దయాదక్షిణాలపై ఆధారపడవలసి వచ్చే**

**ఇప్పటికైనా నూతన చట్టాన్ని రద్దుచేసి పాత నరేగా చట్టాన్ని కొనసాగించాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ**

**ధర్మఘంట ఫిబ్రవరి 02 భువనగిరి:**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తుల, గ్రామీణ ధనిక వర్గాల ప్రయోజనాల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఉరేసి,ప్రజల హక్కుగా ఉన్న పనిని వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా విబి-జి రామ్ జి చట్టాన్ని తెచ్చారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ విమర్శించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పాత నరేగా చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.సోమవారం యాదాద్రి జిల్లా భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి,మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ ఉపాధి హామీ కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ భారతంలో కుల,మత,లింగ బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు వారి జీవన హక్కులను బలోపేతం చేయడానికి వామపక్ష పార్టీల ఒత్తిడి మేరకు 2005లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యూపీఏ-1 ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు.ఈ చట్టం ద్వారా కోట్లాదిమంది కూలీలకు స్వగ్రామంలోనే ఉపాధి లభించిందని,ఆకలి బాధలు, వలసలు తగ్గాయని,ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగిందని, మహిళల ఆర్థిక గౌరవాన్ని బలోపేతం చేసిందన్నారు.2008 లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం వచ్చినప్పటికీ దాని ప్రభావం గ్రామీణ భారతంపై పెద్దగా పడలేదని,కరువుల్లోనూ, కరోనా సమయంలోనూ గ్రామీణ ప్రజలను ఉపాధి హామీ చట్టం ఆదుకుందని తెలిపారు.అలాంటి చట్టానికి మోడీ సర్కారు 10 ఏళ్లుగా తూట్లుబొడుస్తూ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలో భాగంగా జి రామ్ జి చట్టాన్ని తెచ్చారన్నారు.40 శాతం నిధులు రాష్ట్రాలు భరించాలని నిబంధన మోడీ సర్కార్ తీసుకొచ్చిందని,40 శాతం రాష్ట్రాలు ఖర్చు పెడితేనే 60% నిధులు కేంద్రం భరిస్తుందని మెలిక పెట్టిందని విమర్శించారు. 125 రోజులకు ఉపాధి పనిని పెంచామని చెప్తున్న మోడీ ప్రభుత్వం,దీనిని అమలు చేయాలంటే బడ్జెట్లో రూ.3 లక్షల కోట్లు కేటాయించవలసి ఉండగా కేవలం రూ.95 వేల కోట్లకే



పరిమితం చేసిందని విమర్శించారు.వీరు కేటాయించిన నిధులు పాత అప్పులకు కూడా సరిపోవని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం నూతన విబి-జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను కొనసాగించాలని నర్సింహ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి కిషన్,మండల నాయకులు ఏదునూరు వెంకటేష్,గ్రామానికి సంబంధించిన కడారి కృష్ణ, మైలారం శివ,ఎండి.రఫీక్, తూముకుంట వెంకటేష్, పన్నాల నరేందర్ రెడ్డి,బొల్లెపల్లి రమ్య, బొల్లెపల్లి సోనీ, బొల్లెపల్లి కల్పన, బొల్లెపల్లి అనిత,జనగాం సుమలత, ఏదునూరి సోనీ, మావురం భారతమ్మ,గోసన విజయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో చదువుకో తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ.

కోదాడ, ఫిబ్రవరి 2(ధర్మఘంట): శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కోదాడ బ్రాంచ్ ఆఫీసులో చదువుకో తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పొనుగోటి వీరాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారిని చదువుపై మరింత శ్రద్ధ పెట్టేలా ప్రోత్సహించి మరియు వారి లక్ష్యాలను సాధించే దిశగా మార్గ నిర్దేశం చేసే ఒక గొప్ప కార్యక్రమం అని కొనియాడారు.ఇది శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు తలపెట్టిన గొప్ప యజ్ఞం అని,తెలంగాణ రాష్ట్ర స్థాయిలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మొట్టమొదటి స్థానాన్ని పొందిన వారికి ఐదు లక్షల నగదు బహుమానం, రెండవ స్థానాన్ని పొందిన వారికి మూడు లక్షల బహుమానం, ప్రతి జిల్లా టాపర్ కు రెండు లక్షల నగదు బహుమానం, ప్రతి నియోజకవర్గ టాపర్ కు ఒక లక్ష నగదు బహుమానం మరియు ప్రతి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందిన ప్రతి విద్యార్థికి పదివేల నగదు బహుమానం




అందజేయబడుతుందని తెలియజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పొనుగోటి వీరాంజనేయులు మరియు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ రఘు ,ప్రవీణ్, నవీన్, ఎల్లయ్య, చిరంజీవి, రమేష్ మరియు డెవలప్మెంట్ ఆఫీసర్స్ సాదె నాగేశ్వరరావు, వేములరాజు, వెంకటనరసయ్య, ఈదయ్య, హరిబాబు,నరసయ్య,లలిత, సైదులు, నరసింహారావు, గోపిరెడ్డి,నలిని,అనూష తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ సౌమ్య మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ







**నిజామాబాద్ ఫిబ్రవరి 02 ధర్మ ఘంట:**గత నెల 23 న గంజాయి స్మగ్లర్ల అమానుష దాడిలో తీవ్రంగా గాయపడి, నిమ్స్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతూ... తుది శ్వాస వదిలిన, ఎక్సైజ్ మహిళ కానిస్టేబుల్ గాజుల సౌమ్య మృతికి సంతాప సూచకంగా టీఎన్జీవో ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ , టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన, సోమవారం సాయంత్రం టిఎన్జీవో జిల్లా కార్యాలయం నుండి ఎన్టీఆర్ చౌరస్తా,కోర్టు చౌరస్తా మీదుగా నగరంలోని ప్రధాన కూడలీల గుండా అమర్ రహే... గాజుల సౌమ్య అంటూ నినాదాలు చేస్తూ కోవత్తుల ర్యాలీ చేపట్టారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి సుమన్ కుమార్ మాట్లాడుతూ ధీరవనిత గాజుల సౌమ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపర్చారు. టీఎన్జీవో సంఘం వారి కుటుంబానికి అండగా ఉంటుందని, దాడికి పాల్పడిన దోషులను చట్టరీత్యా వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమానికి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రమన్ రెడ్డి , టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, మచ్చుకూరి సతీష్, జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అతీక్అహ్మద్, సునీత,మంజుల, జాఫర్ హుస్సేన్, మాణిక్యం, పురుషోత్తం,అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, వివిధ యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు జ్ఞానేశ్వర్, సృజన్ కుమార్ ,సూర్య ప్రకాష్, విశాల్, నాగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, క్లాస్ ఫోర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్,టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్ , అన్ని శాఖల ఉద్యోగులు , మహిళా ఉద్యోగిణులు అధిక సంఖ్యలో హాజరై, వీరవనితకు ఘనంగా నివాళులు అర్పించారు .

## భాజపా అభ్యర్థులకు మార్గదర్శకాలు


**ఐక్యంగా పని చేస్తే విజయం తథ్యమన్న అర్బన్ ఎమ్మెల్యే**




నిజామాబాద్ ఫిబ్రవరి 02 ధర్మ ఘంట:ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభ్యర్థులంతా ఐక్యంగా పనిచేస్తే ఇందూర్‌లో ఘన విజయం ఖాయమని ఈ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ స్పష్టం చేసారు.గత రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఇందూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కాలంలో, నగర అభివృద్ధి కోసం సుమారు రూ.130 కోట్ల నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో టి యు ఎఫ్ ఐడి సి ద్వారా ప్రతి డివిజన్‌కు రూ.1 కోటి చొప్పున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు.డివిజన్ కి కోటి రూపాయల నిధులతో సమగ్ర అభివృద్ధి పనులు జరగబోతున్నాయన్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగించబోతున్నాం అన్నారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.23 కోట్లతో నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. రానున్న ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవి ఈసారి తప్పకుండా భారతీయ జనతా పార్టీదేనని ధీమా వ్యక్తం చేసారు. ఇందూర్ నగరంలో నిర్వహించిన అన్ని సర్వేలు పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇందూర్ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతుగా నిలుస్తున్నారని, అందుకే “మన ఇందూర్ మన మేయర్ ” అన్న నినాదం ప్రజల్లో నిజమై నిలుస్తోంది అని తెలిపారు. ఇది కేవలం నినాదం మాత్రమే కాదు, ఇది ఇందూర్ ప్రజల మనసులోని వాస్తవ స్వరం అని పేర్కొన్నారు. రేపటి నుండి పూర్తిస్థాయిలో అర్బన్ ఎమ్మెల్యే ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, ద్వారా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానన్నారు.

## వికసిత్ భారత్ బడ్జెట్ కాదు చప్పట్లు కొట్టే బడ్జెట్ మాత్రమే

**పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య**



**ధర్మ ఘంట ఫిబ్రవరి 2,** ఆత్మకూర్ ఎస్ : 2026-27 ఆర్థిక సంవత్సరానికి పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ బడ్జెట్ కాదు చప్పట్లు కొట్టే బడ్జెట్ మాత్రమే అని పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నేను విలేకరులతో మాట్లాడుతూ మంత్రి ప్రసంగంలో తమ ప్రభుత్వాన్ని పొగుడుతూ దేశానికి గొప్ప బడ్జెట్ గా వికసిత్ భారత అభివృద్ధి ముందుకు పోతుందని గొప్పలు చెప్పుకోవడానికి తప్ప ఈ దేశంలో పేద ప్రజల్ని మెయిన్ స్ట్రీమ్ లో తీసుకొచ్చి ఆర్థిక నమూనా కాదని ఆయన అన్నారు.ఇది సంపన్నుల ను కార్పోరేట్ శక్తులను మరింత సంపన్నులుగా చేసేవిదిగా పేదలను మరింతగా పేదరికంలోకి నెట్టే బడ్జెట్ గా ఉన్నదన్నారు. మూలధనం12 లక్షల కోట్ల ద్రవ్య లోటు 4-3% అప్పు ద్వారా 24% అమ్మకం ద్వారా 9% అందుకే ఇది అమ్మకాల బడ్జెట్ అప్పుల బడ్జెట్ దేశం రాష్ట్రాలన్నీ కలిపి 100 లక్షల కోట్ల పైగా అప్పు ఉన్నాయి అందుకే దేశంలో సంపన్నుల ఆదాయం పెరుగుతూ పేదల ఆదాయం తగ్గిపోతుందన్నారు.భారతదేశం రెండు రకాలుగా సంపన్నుల భారతదేశం పేద ప్రజల భారతదేశం అని అన్నారు. నిన్న ముహూర్తం ద్వారా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారని ఇటువంటి మూఢనమ్మకాలు ఉన్న ప్రభుత్వం దగ్గర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించడంకష్టంగా ఉంటుందని విమర్శించారు.